ANDHRA JYOTHI Vijayawada Regd. No. H 543 ఉదయం 122156 ** Telephone: 4345

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మేనేజింగ్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

"వీనస్" పై చైనీస్ దాడి

కయిరో, అక్టోబర్ 5— చైనీయుల సాంస్కృతిక విప్లవం మరొక వెర్రితల వేసింది. శృంగారరసాధి దేవత అయిన "వీనస్"పై వీ రిప్పుడు దాడి ప్రారంభించారు. కయిరోలోని చైనీస్ రాయబారి అధికార నివాస భవనంలోగల "వీనస్" విగ్రహం ఇటీవల తొలగించబడింది, దీనిస్థానంలో మావో చిత్రపటం వ్రేలాడుతున్నది. "బూర్జువా" సంప్రదాయానికి చెందినవని చైనీయులు భావించిన ఇతర విగ్రహాలను కూడా తొలగించివేశారు.

సంపుటి 7 :: సంచిక 96 | విజయవాడ, అక్టోబర్ 6, 1966 గురువారం | 6 పేజీలు :: 10 పైసలు

ఉత్తరప్రదేశ్‌లో విద్యార్థుల అల్లర్లు ఆగ్రానగరానికి విస్తరణ

దుకాణాలను, విద్యాసంస్థలను మూసివేయవలసిందిగా వేలాదిమంది ప్రదర్శనలు

సిటీబస్సు తగులబెట్టి, రాళ్ళురువ్వినారట

ఆగ్రా, అక్టోబర్ 5—

నగరంలోని దుకాణాలను, విద్యా సంస్థలను మూసివేయాలని కోరుతూ వేలాది విద్యార్థులు నేడు ఆగ్రాలో ప్రదర్శనలు జరిపారు.

ప్రధాన వీధులలో ఊరేగుతూ ఒక సిటీబస్సును తగులబెట్టారు. వీధి దీపాలను బద్దలుకొట్టి, మోటారుశకటాలపై రాళ్ళు రువ్వారు.

కాన్పూరు, తదితర ఉత్తరప్రదేశ్ నగరాలలో విద్యార్థులపై పోలీసులు అత్యాచారాలు జరిపారని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా విద్యార్థులు ఈ ప్రదర్శనలను జరిపారు.

కాలేజీల మూసివేత

మూడు జాగ్రత్త చర్యగా జిల్లాలోని డిగ్రీ కాలేజీలన్నింటిని 5, 6 తేదీలలో మూసివేయవలసిందిగా ఆగ్రా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ గత రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

గోరఖ్‌పూర్‌లో విద్యా సంస్థల మూసివేత

గోరఖ్‌పూర్, అక్టోబరు 5— గోరఖ్‌పూర్ జిల్లాలో అయిదు, ఆరు జిల్లాలలో కాలేజీలను పాఠశాలలను మూసివేయవలసిందిగా జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేశారు.

గోరఖ్‌పూర్ "బంద్", విద్యార్థుల అల్లర్ల దృష్ట్యా మేజిస్ట్రేట్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

"సుచేత మంత్రివర్గం రాజీనామా చేయాలి"

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 — ఉత్తర ప్రదేశ్‌లో కాన్పూర్, తదితర నగరాలలో జరిగిన సంఘటనలపై పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ రామసేవక్ యాదవ్, శ్రీ డి. ఎల్. సేన్‌గుప్తా వ్యాఖ్యానిస్తూ శ్రీమతి సుచేత కృపలాని నాయకత్వంగల ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం తక్షణమే రాజీనామా చేయాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లో ఈ నాడు జరుగుతున్న సంఘటనలు, నియంతృత్వపాలనలో వున్న రాష్ట్రంలో మాత్రమే జరుగుతాయని భావించి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో ఈ నాడు పోలీసు రాజ్యం వున్నదని, పోలీసులకు తమ ఇష్టం వచ్చినట్లు వారిని చావబాదేహక్కును ప్రభుత్వం ఇచ్చినదని కూడా వారు విమర్శించారు. ఉత్తరప్రదేశ్ వ్యవహారాలలో కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలని వారు కోరారు.

మాంఫీర్‌లో 144 వ సెక్షన్

మాంఫీర్, అక్టోబర్ 5— రాష్ట్రంలో విద్యార్థుల ఆందోళనవల్ల స్థానికంగా ముందు జాగ్రత్తగా ఉరేగింపులను, సమావేశాలను నిషేధిస్తూ జిల్లా మేజిస్ట్రేట్ నిన్న 144 వ సెక్షన్ కింద ఉత్తర్వులను జారీ చేశారు.

మాంఫీర్ జిల్లాలో కళాశాలలను, పాఠశాలలను నిన్న, నేడు మూసివేశారు.

మాంఫీర్ పట్టణంలో సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

ఆరాలో కళాశాలల మూసివేత

ఆరా, అక్టోబరు 5— దాదాపు రెండు వందలమంది విద్యార్థులు నిన్న సాయంత్రం స్థానిక సినిమా హాలుకు చెందిన ఆస్తులకు నిప్పు పెట్టడంతో నగరంలోని కాలేజీలన్నింటిని నేటినుంచి శనివారం వరకు మూసివేశారు.

దాదాపు 25 వేల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్లు పోలీసు వర్గాలవారు చెబుతున్నారు.

కాన్పూర్ సంఘటనలపై దర్యాప్తు

కాన్పూర్‌లో నిన్న జరిగిన సంఘటనలపై దర్యాప్తుకు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. కె. త్రివేది ఉత్తర్వులు జారీ చేశారు.

పాట్నా కాలేజీలలో తరగతుల రద్దు

పాట్నా, అక్టోబరు 5— సమస్తిపూర్‌లో సెప్టెంబర్ 29 వ తేదీన పోలీసు కాల్పులకు నిరసనగా తరగతుల నుంచి బయటకు రావలసిందిగా విద్యార్థులు ఇటుక, జజ్జులుగా ప్రదరం చేసిన పలితంగా విద్యార్థులు తరగతులు వదిలి బయటకు వెళ్ళారంటూ పాట్నాలోని కాలేజీలన్నింటిలోను క్లాసులను రద్దు చేశారు.

పాట్నాలో మెయిన్‌రోడ్డు విద్యార్థులతో కిటకిటలాడి పోయింది.

సమస్తిపూర్‌లో పోలీసు కాల్పుల ఫలితంగా బీహార్‌లో వివిధ ప్రాంతాలలో విద్యార్థులలో ఏర్పడిన ఉద్రిక్తతను గురించి బీహార్ శాసనసభలో రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రామానంద్ తివారి ప్రస్తావించారు.

డాక్టర్ త్రిగుణసేన్ విమర్శ

కలకత్తా, అక్టోబర్ 5 — ప్రతి అల్లరికి విద్యార్థులేరాజులని నిందించే వైఖరిని బనారస్ హిందూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ త్రిగుణసేన్ నిన్న బహిరంగా విమర్శించారు.

బనారస్ హిందూ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశంలో డాక్టర్ సేన్ ప్రసంగిస్తూ ఈ అల్లర్లకు మూలకారణాన్ని అన్వేషించాలని అన్నారు.

పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 — ఉత్తర ప్రదేశ్‌లో ఇటీవల పోలీసుల అత్యాచారాలను గురించి న్యాయ దర్యాప్తు జరపాలని ముగ్గురు పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ కె. కె. నాయర్, శ్రీ రామసేవక్ యాదవ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్, భారతీయ జనసంఘాలకు చెందిన ఉత్తర ప్రదేశ్‌లో పోలీసుల అత్యాచారాలు జరగడం పట్ల వారు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. పోలీసులు విద్యార్థులను వక్రీకరించి తీవ్ర హింస, విచక్షణలకు చెందిన ప్రజలను విపరీతంగా హింసిస్తున్నారని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు శ్రీ కె. బి. సహాయ్ విజ్ఞప్తి

పాట్నా, అక్టోబర్ 5— రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడానికి కేంద్రప్రభుత్వం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ నిన్న రాత్రి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

పోలీసు స్టేషన్‌పై విద్యార్థుల దాడి

కాన్పూర్ సమీపంలో

కాన్పూర్, అక్టోబర్ 5—ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో పతేపూర్ జిల్లా పరిహద్దులో వున్న నార్వార్‌లో కాలేజి విద్యార్థులు నేడు పోలీసుస్టేషన్‌పై దాడిచేశారని, పోస్టాఫీసు నుంచి రొక్కం, తపాలాబిళ్ళలు లూటీ చేశారని, మరొక ప్రభుత్వ కార్యాలయానికి నిప్పు పెట్టారని నేడక్కడకు వార్తలు చేరాయి.

అంతర్వాత విద్యార్థులు గ్వాన్ గ్రామానికి వెళ్ళి గ్రామాధికారి ఇంటిపై దాడిచేశారు.

ఆ గ్రామానికి హుటాహుటిని పోలీసులని పంపారు.

ప్యాసింజర్ రైలు నిలిపివేత

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోవున్న ఉత్రిపూర్ స్టేషన్‌లో ఒక ప్యాసింజర్ రైలును కాలేజి విద్యార్థులు నేడు దాదాపు రెండు గంటలు నిలిపివేశారు.

దీనికి సంబంధించిన వివరాలు వెంటనే అందలేదు.

అలహాబాద్‌లో నందా, సుచేతల గడ్డిబొమ్మల దగ్ధం

నేడు "బంద్" నిర్వహణకు విద్యార్థుల నిర్ణయం

అలహాబాద్, అక్టోబర్ 5— ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో పోలీసుల అత్యాచారాల వల్ల నిరసన తెలుపుతున్న అలహాబాద్ విద్యార్థులు నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ నందా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీల గడ్డి బొమ్మలను తగలపెట్టారు.

నగర కొత్వాలి వెనుకగ నందా గడ్డిబొమ్మను తగలపెట్టారు. అక్కడ 20 నిమిషాలు నేపు విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసు జోక్యం చేసుకొనలేదు

విద్యార్థులు నగర జిల్లా వరకు మరొక శ్రీమతి కృపాలని బొమ్మను తగులబెట్టారు.

రేపు అలహాబాద్ బంద్‌కు విద్యార్థులు నిర్ణయించి తనతో సహకరించాలని వర్తకులను కోరారు.

నేడు విద్యార్థుల నిరసన సమావేశం వగరంలోని వివిధ మహాల్లా మ్యాటినీ ఆటలను రద్దు చేశాయి.

రష్యాపై చైనా నాయకుల ఆరోపణలు

"ప్రావ్దా" నిశిత విమర్శ

మాస్కో, అక్టోబర్ 5 — చైనా నాయకులు సోవియెట్ ప్రజలతో చైనాకు అనాదిగా గల స్నేహసంబంధాలను విస్మరిస్తున్నారని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక ప్రావ్దా నిన్న నిశితంగా విమర్శించింది.

పీకింగ్‌లోని మెక్సూస్కోయ్ వేదిక నుంచి ఈ నాడు రష్యాపై చైనా నాయకులు దాడి చేస్తున్నారని, అట్టి విమర్శలను సోవియెట్ యూనియన్ ప్రజల శత్రువులైన అమెరికన్ సామ్రాజ్యవాదులుకూడా ఎప్పుడు చేయలేదని ఆ పత్రిక పేర్కొన్నది.

వియత్నాం విషయంలో వాషింగ్టన్‌తో మాస్కో లాలూచి అయినదని ఆరోపిస్తూ అక్టోబర్ ఒకటవ తేదీన చైనా రక్షణమంత్రి చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ప్రావ్దా ఈ విధంగా పేర్కొన్నది.

"చైనా నాయకుల ప్రసంగాలు, వినాదాలు రెండే అంశాలకు సంబంధించినవి. ఒకటి మావో వ్యక్తి పూజ, రెండవది ఆయన ప్రారంభించిన "సాంస్కృతిక విప్లవాన్ని పొగడడం" అని ఆ పత్రిక పేర్కొన్నది.



అదే ఇక్కడైతే....

వెనిస్ నగరంపై దండయాత్ర చేసిన ఎలుకలతో పోరాడ్డానికి ఆరు వందల మంది పోలీసులను సమీకరించినట్టు వార్త

పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన నాగ, మిజో విద్రోహులు

మణిపూర్ ప్రాంతంలో ప్రవేశించినట్టు వార్త

ఇంఫాల్, అక్టోబర్ 5—

తూర్పు పాకిస్తాన్‌లో సైనిక శిక్షణ పొందిన తర్వాత నాగ విద్రోహులు, మిజో తిరుగుబాటుదారులు, పైట్‌లు మొత్తం 100 మంది మణిపూర్ ప్రాంతంలో ప్రవేశించినట్టు అధికారవార్తలు తెలుపుతున్నవి.

సెప్టెంబర్ 29వతేదీన ఈ విద్రోహులు మూర్‌దంద్రపూర్ సబ్‌డివిజన్ లోని కంగ్‌కపి ప్రాంతంలో కనిపించారని వాడుటామెంగ్‌లాంగ్ సబ్‌డివిజన్‌వైపు వెళ్ళారని ఈ వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ వార్త తెలియగానే కంగ్‌పి నుంచి టామెంగ్‌లాంగ్ తఖ్రుర్‌మావోసబ్‌డివిజన్‌కు వెళ్ళేదారులలో భద్రతాదళాలు తమ గస్తీ చర్యలను మరింత కట్టుదిట్టం చేశాయి.

భూమిశిస్తు రద్దుకు మైసూరు యోచన

బెంగుళూరు, అక్టోబరు 5— మైసూరు మంత్రివర్గం నేడు జరిగిన సమావేశంలో భూమిశిస్తు రద్దుసమస్య గురించి చర్చించింది.

ఈ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించడానికి రోజులలో నివేదిక సమర్పించడానికి నల్లూరు నర్సింగరావుతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

పరిస్థితులకు అనుగుణంగాని ఈనాటి భూమి రద్దుచేసి వ్యవసాయ ఆదాయం పన్నును విధించాలని మైసూరు అసెంబ్లీలో సభ్యులు కోరారు.

17 వ తేదీన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 — కాంగ్రెసుపార్టీ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఈనెల 12వతేదీన సమావేశం కానున్నది.

పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ ఈ విషయం తెలుపుతూ దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ సమావేశం చర్చ జరగగలదన్నారు.

బొరంగాబాద్‌కు సుమారు 80 మైళ్ళ దూరంలోవున్న బిర్‌పట్టణంలో అక్టోబర్ మూడవ తేదీన ఉరేగింపు జరిగినప్పుడు జరిగిన ఘర్షణలు పరిశీలించి పోలీసుల జోక్యం చేసికొని ప్రదర్శనలను చెదరగొట్టినట్టు తెలియవచ్చింది.

యు.పి., బీహార్‌లలో దుర్భిక్ష పరిస్థితి

ప్రజా సోషలిస్టు పార్టీ తీవ్ర ఆందోళన

లక్నో, అక్టోబర్ 5—ఉత్తరప్రదేశ్, బీహారు రాష్ట్రాలలో దుర్భిక్షానికి గురి అయిన ప్రాంతాల ప్రజల దుర్భర పరిస్థితి వల్ల ప్రజా సోషలిస్టు పార్టీల జాతీయ కార్యవర్గం సమావేశాలను ప్రకటించినది.

రెండు రాష్ట్రాలలోని ప్రజలకు సహాయపడేందుకు అంతర్రాష్ట్రీయ సహాయ సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూచించినది.

బీహార్‌ను కరువు ప్రాంతంగా వెంటనే ప్రకటించాలని కోరాడు.

నాగపూరు పవర్ సప్లయి కంపెనీ ఉద్యోగులు వారం రోజులుగా సాగిస్తున్న ఆందోళనను అక్టోబర్ అయిదవ తేదీన విరమించుకున్నారు.

టికంఘర్‌లో పోలీసు కాల్పులు

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

భోపాల్ అక్టోబర్ 5 —వింధ్య ప్రాంతంలోని టికంఘర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంపై దాడి చేసిన ఒక విద్యార్థి గుంపుపై పోలీసులు కాల్పులు జరిపినట్టు ఇక్కడకు అధికార రీత్యా వార్తలు చేరినవి.

ఈ కాల్పులలో ఇద్దరు విద్యార్థులకు గాయాలు తగిలాయని, అయితే వారి ప్రాణాలకు ప్రమాదం లేదని ఈ వార్త తెలుపుతున్నది.

ఈ సంఘటన నివయారింకా అందలేదు.

కాని తొలి వార్తల ప్రకారం నేటి ఉదయంనుంచి స్థానిక కళాశాల విద్యార్థులు, హయ్యర్ సెకండరీస్కూలు విద్యార్థులు ఇటీవల గ్వాలియర్‌లోను, మధ్యప్రదేశ్ లోని యితర పట్టణాలలోను విద్యార్థులపై పోలీసులు జరిపిన అత్యాచారాలను ఖండిస్తూ వీధులలో ఊరేగింపు జరిపారని తెలుస్తున్నది.

విద్యార్థి ప్రదర్శనకు జిల్లా మేజిస్ట్రేట్ ఇంటిపైన, పోలీసు సూపరింటెండెంట్ ఇంటిపైన, కాలేజి ప్రిన్సిపాల్ ఇంటిపైన కూడా రాళ్ళు రువ్వారని, అయితే ఇవి విస్తృతం కాలేదని ఈ వార్త పేర్కొన్నది.

విద్యార్థుల గుంపు కలెక్టర్ కార్యాలయం పట్టణ పరిధి త్యాగ వారిలో కొందరు ఆ భవనంపై నిప్పుపెట్టడానికి యత్నించారని పోలీసులు లాఠీచార్జీ జరిపినా ప్రయోజనం లేకపోవడంతో కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

బ్రిటన్‌లో ధరల, వేతనాల స్తంభన

శాసనబద్ధం చేయడానికి ప్రభుత్వ నిర్ణయం

లండన్, అక్టోబర్ 5—

పని వారాల వేతన, ధరల స్తంభనను శాసనంద్వారా నిర్బంధం చేయడానికి బ్రిటిష్ లేబర్ మంత్రివర్గం నిన్న శాంతి నిర్ణయించింది.

వేతనాల, ధరల స్తంభనను కార్మికులు సంఘాలు స్వచ్ఛందంగా ఒప్పుకోవడమే నష్టమైన తర్వాత దాన్ని చట్టబద్ధం చేయాలని ప్రధాని హెరాల్డ్ విల్సన్, ఆయన మంత్రివర్గం నిర్ణయించింది.

మంత్రివర్గం నిర్ణయం పార్లమెంట్ రాజీనామా ముద్ర పొందవలసివుంది, అనుమతి కోసం మంత్రులు ప్రస్తుతం అమెరికాలో విశ్రాంతి తీసుకొంటున్న బార్బారా కాసిల్‌కు వెళ్ళవలసివుంది.

వేతన స్తంభనను ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో దాన్ని నిరోధించడానికి వారికి అయిదువందల పౌండ్లకు జరిమానా విధించడానికి ఈ నిర్ణయంవల్ల ఆర్థిక వ్యవహారాల మంత్రి మైకేల్ స్టూవర్టుకు అధికారం లభిస్తుంది. వేతనాలను పెంచడానికి యజమానులు నిరాకరించినపక్షంలో వారిపై కార్మికులు సమ్మెరీత్యా చర్యలు గైకొనకుండా నిరోధించడానికి కూడా ఇది అవకాశం కల్పిస్తుంది.

ఈ చర్య రాత్రి అమోదముద్ర పొందిన 24 గంటలలో అమలులోకి రాగలదు.

ప్రధాని విల్సన్ ప్రకటన

బ్రిటన్ స్వరూపాన్ని మార్చి ఆర్థికవ్యవస్థను పటిష్టంచేయాలని లేబర్‌పార్టీ కృతనిశ్చయంతో వున్నట్టు ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ లక్ష్యసాధనకు తమ అభిప్రాయాలను మార్చుకొనడానికి కార్మికులు సిద్ధంగా వుండాలని ఆయన ఉద్బోధించారు.

బ్రిటిష్ లేబర్‌పార్టీ వార్షిక సమావేశంలో తన విధానాలపై బాహుళ్యం విమర్శకు సమాధానమిస్తూ, ప్రభుత్వం తీసుకొన్న వేతనాల స్తంభన చర్యవల్ల ఆర్థిక వ్యవస్థ పటిష్టం కాగలదని, గట్టి నిర్ణయం విధానాన్ని అనుసరించవచ్చునని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో తుపాను బీభత్సం

రెండువేల మంది మరణించినట్టు అనధికారుల అంచనా

ఢాకా, అక్టోబర్ 5— తూర్పుపాకిస్తాన్ కోస్తా జిల్లాలలోను, దీవులలోను తుపాను వల్ల మరణించినవారి సంఖ్య 1500 నుంచి 2000 వరకు వుండవచ్చునని అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

అధికారులు ఈ తుపానువల్ల 820 మంది మాత్రమే మరణించినట్టు చెబుతున్నారు.

తూర్పు పాకిస్తాన్ తీరానికి 15 మైళ్ళ దూరంలో వున్న దీవిలో పెద్దసంఖ్యలో మరణించినట్టు అక్కడనుంచి వచ్చిన ఒకరు చెప్పారు.

బంగాళాఖాతంలోని తూర్పు దీవులలో ఇంకా వేలాదిమంది మరణించి వుండవచ్చునని అనుకుంటున్నారు.

ఇండియా, నేపాల్ స్నేహసంబంధాలు

మరింత బలపడగలవని ఖట్మండూ విందులో ప్రధాని ఇందిర, రాజా మహేంద్రుల ఉద్ఘాటన

ఖట్మండు, అక్టోబర్ 5—

ఇండియా, నేపాల్‌లమధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడగలవన్న విశ్వాసాన్ని రాజా మహేంద్ర, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పునరుద్ఘాటించారు.

శ్రీమతి ఇందిరా గాంధి గౌరవార్థం జరిగిన విందులో వారిరువురూ ప్రసంగిస్తూ రెండు దేశాల మధ్య అనాదిగాగల సంబంధాలను గురించి నొక్కి చెప్పారు.

ఈ రెండు దేశాల మధ్యగల సంబంధాలకు చారిత్రక ప్రాధాన్యం కలదని రాజా మహేంద్ర వర్ణించారు.

"పరస్పరం లేకుండా" ఏ దేశం నుంచి సహాయం అభించినా అదు వంతోవంతో స్వీకరించగలమని రాజా మహేంద్ర ప్రకటించగా, ఇతర దేశాలనుంచి ఇండియా ఏ విధంగా సహాయాన్ని తీసుకుంటున్నదో, అదే అంతర్జాతీయ సహకార దృక్పథంతో నేపాల్‌కు ఇండియా ఆర్థిక సహాయం చేస్తున్నదని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

ఇండియా, నేపాలీలవంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు శాంతి, స్నేహం, పరస్పర సుహృద్భావం ప్రాతిపదికపై మాత్రమే పురోగమించగలవని రాజా మహేంద్ర ఉద్ఘాటించారు. ఈ విషయం అనుమానరహితమైనదని ఆయన వివరించారు.

సమానత్వం, పరస్పర సుహృద్భావం, పరస్పర గౌరవం, స్నేహభావం ప్రాతిపదికపై ఏ సమస్యనైనా సంతృప్తికరంగా పరిష్కరించుకొనవచ్చునని నేపాల్ విశ్వసిస్తున్నట్టు రాజా మహేంద్ర చెప్పారు. ఏ సమస్య కూడా బలప్రయోగం ద్వారా గాని, అంతరంగిక వ్యవహారాలలో ఇతరుల జోక్యం చేసుకొనడం ద్వారా గాని సంతృప్తి దృక్పథాన్ని అవలంబించడం ద్వారా గాని పరిష్కారం కాలేదని అయన ఉద్ఘాటించారు.

శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రసంగంలో నేపాల్, ఇండియాల మధ్య స్నేహం అచంచలమైనదని, దృఢమైనదని ఉద్ఘాటించారు.

"మన ప్రజలు స్నేహాన్ని కాంక్షిస్తున్నారు. మన ప్రభుత్వాలు అందుకే కృషి చేస్తున్నాయి. చారిత్రక, భౌగోళిక పరిస్థితులు దృష్ట్యా, ఉభయదేశాల శ్రేయస్సు దృష్ట్యా ఈ రెండు దేశాల మధ్య మైత్రి అవసరం" అని ప్రధాని ఇందిర అన్నారు.

ఇండో-నేపాల్ సంబంధాలు

ఇండో-నేపాల్ సంబంధాలలో అవసరమైన ఉత్సన్నమౌతున్న సమస్యలు ఉభయ ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పరిష్కరించుకొనగలవని, యాదృచ్ఛికమైనవని. వీటన్నిటికీ రెండు దేశాల మైత్రికి భంగం వాటిల్లదని భారత ప్రధాని అన్నారు.

నేపాల్ పురోగతి

రాజామహేంద్ర నాయకత్వాన సాంఘిక, ఆర్థికరంగాలలో నేపాల్ పురోగతిని సాధిస్తున్నదని శ్రీమతి గాంధి ప్రకటించారు.

నేపాల్‌కు సహాయం చేయగలుగుతున్నందుకు ఇండియా సంతోషిస్తున్నదని ఆమె అన్నారు. నేపాల్, ఇండియాలమధ్య ఆర్థిక, సాంస్కృతిక సహకారం, సమానత్వం, పరస్పర ప్రయోజనం సిద్ధాంతాల ప్రాతిపదికపై నిర్మితమైన మైత్రికి మరొక నిదర్శనమని శ్రీమతి గాంధి వర్ణించారు.

తనకు మనసైన స్వాగతం చెప్పినందుకు నేపాల్ రాజుకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శ్రీమతి గాంధి ఇలా అన్నారు:

"ఖట్మండూలో నా పట్ల మీరు చూపిన గౌరవ మర్యాదలు నాకు అమితసంతోషాన్ని కలిగించాయి. గౌరవ మర్యాదలు పొందడానికి మరికాని, రెండు దేశాలమధ్య ఏవో సమస్యల పరిష్కారానికిగాని నేను ఇక్కడికి రాలేదు. ఇండియా, నేపాల్‌ల మధ్య అనాదిగాగల స్నేహసంబంధాల దృష్ట్యా నేను వచ్చాను."

"ఆధునిక సమాజం మనగలగాలంటే శాస్త్రీయ విజ్ఞానం, ఆధ్యాత్మిక చింతన కలసి వుండాలి. శాస్త్రీయ విజ్ఞానం లేకుండా మనం జీవించలేం. అదేవిధంగా ఆధ్యాత్మిక చింతనలేని ప్రపంచం వినాశనం కాగలదని" అన్న జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసాన్ని ఉదహరిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి తన ప్రసంగాన్ని ముగించారు.

భారత రాష్ట్రపతికి రాజా మహేంద్ర టోస్టు ప్రతిపాదిస్తూ ఇండియా, నేపాల్‌ల మధ్య అనాదిగాగల సంబంధాలకు చారిత్రక ప్రాధాన్యం కలదని అన్నారు.

లోకంతీరు

"సెక్రటేరియట్ ముందు ఓ చిన్న షెడ్డు కట్టింది అద్దెకిద్దా మనుకుంటున్నానోయ్ ఈ నిరశన ప్రకటన చేసేవారికోసం!"

1966 అక్టోబర్ 6 గురువారం
శ్రీ [illegible]
భాద్రపద బహుళ షష్ఠి
షష్ఠి: ఉ॥ 7.20 మృగశిర: సా॥ 5.48
వర్జ్యం: రా॥ 2.13 నుంచి 3.49 వరకు

1966 అక్టోబర్ 7 శుక్రవారం
శ్రీ [illegible]
భాద్రపద బహుళ సప్తమి
సప్తమి: ఉ॥ 7.02 ఆరుద్ర: సా॥ 5.52
వర్జ్యం: రా॥ 5.24 నుంచి

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండియా, నేపాల్

ప్రధాని ఇందిరాగాంధి ప్రస్తుతం నేపాల్‌లో పర్యటిస్తున్నారు. ఆమె పేర్కొన్నట్టు, ప్రత్యేకించి ఉన్నత స్థాయిలో చర్చించవలసినంత పెద్ద సమస్య లేవీ ఉభయదేశాలమధ్య లేవు. అంతేకాదు; వాటి స్నేహ సంబంధాలు ఇప్పుడున్నంత సన్నిహితంగా మునుపెన్నడు లేనిమాటకూడా నిజం. అయినా, ఉభయ దేశాల అధినేతలు అప్పుడప్పుడు ఈ విధంగా కలుసుకొనడం, సంభాషణలు జరపడం అవసరమనడంలో సందేహంలేదు.

అయిదారేళ్ళ కిందట ఒకానొక దశలో ఇండియా, నేపాల్‌లమధ్య దురదృష్టవశాత్తు రకరకాలు, వరస్పరానుమానాలు పొడచూపాయి. పొరుగునవున్న ఇండియావంటి పెద్ద దేశం తన ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోవచ్చుననే భయం నేపాల్‌కు కలగడంలో ఆశ్చర్యంలేదు. అదేవిధంగా రెండు పెద్ద దేశాలమధ్యవున్న నేపాల్‌వంటి చిన్న రాజ్యం తటస్థ విధానాన్ని అనుసరించబోతే మనం పొరబాటుగా అర్థంచేసుకోవడంలోకూడా అసహజంలేదు. కాని, కొద్ది కాలంలోనే ఈ అపుమానాలన్నీ నిరాధారమని తేలిపోవడం, రెండింటిమధ్య స్నేహ సంబంధాలు తమ ఎప్పటి స్వచ్ఛతతో, ప్రకాశించడం జరిగింది.

ఆ తర్వాతకూడా చైనా, పాకిస్తాన్‌లు పుల్లలు పెట్టడానికి, ఏదో విధంగా సంబంధాలు చెడగొట్టడానికి ప్రయత్నించకపోలేదు. కాని, నేపాల్ ప్రభుత్వానికి ఇండియా సుహృద్భావంమీద కుదురుకున్న గాఢవిశ్వాసం వల్లనేమి, ఇండియా నేపాల్‌తో వ్యవహరించడంలో చూపిన దాత్య కుశలత వల్లనేమి- వాటి ప్రయత్నాలేవీ సాగిరాలేదు.

కడచిన మూడు ప్రణాళికలలో ఇండియా నేపాల్ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడింది. ఈ తోడ్పాటు బహుముఖంగా, నేపాలీల నిత్యజీవితంలోని దాదాపు ప్రతి రంగానికి విస్తరించింది. రహదార్ల నిర్మాణంలో, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణంలో, విద్యారంగంలో, ఇతర ప్రజాహిత పథకాలలో ఇండియా తోడ్పాటు నేపాల్‌కు అమూల్యమైంది.

ఇవే సహాయ, సహకారాలను చతుర్థ ప్రణాళికలోకూడా ఇండియా కొనసాగించడం అవసరం. మన ఆర్థికాభివృద్ధికే మనం ఇతర దేశాల సహాయంపై ఆధారపడివున్నమాట నిజమే. కాని, ఈ కారణాన పొరుగుదేశాల అభ్యున్నతికి మనం చేయగలిగిన సహాయాన్ని చేయడంలో ఆలసత్వం వహించడం తగదు. కేవలం మాటలతో, మర్యాదలతో ఆగిపోయే మైత్రి ఎల్లకాలానికి దృఢంగా నిలిచిపోతుందనుకొనడం పొరబాటు. మైత్రిని మరింత గాఢం చేసుకొనడానికి ఆర్థిక సహకారం చక్కని అవకాశ మిస్తుంది. శ్రీమతి ఇందిరాగాంధి ఖట్మాండూలో జరిపే చర్చలు ఇందుకు దోహదకరం కాగలవని ఆశించవచ్చు.

విద్యార్థుల అల్లర్లు

ఉత్తరాది రాష్ట్రాలలో విద్యార్థుల అల్లర్లు, ఆగడాలు నానాటికి శ్రుతిమించి రాగానపడుతున్నాయి. ఏక కాలంలో అనేక రాష్ట్రాలలో, అనేక పట్టణాలలో ఇవి ఉధృత రూపం దాల్చి కొనసాగడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహారు, మధ్య ప్రదేశ్‌లలో పెక్కుచోట్ల కాలేజీలు, స్కూళ్లు, యూనివర్సిటీలుకూడా మూతపడవలసిరావడం, విద్యార్థుల చదువులకు అంతరాయం కలగడం విషాదం కలిగిస్తున్నది.

ఈ విధంగా ఎందుకు జరగాలో ఎవరికీ కొరుకుడు పడడంలేదు. అకస్మాత్తు కారణాన్ని పురస్కరించుకుని విద్యార్థులు క్రమశిక్షణను ఉల్లంఘించి, వీధులలోపడి నానా హంగామా చేస్తున్నారు. బస్సులను తగలబెట్టడం, టెలిఫోన్ తీగలను తెంపివేయడం, రాళ్ళురువ్వడం వంటి ఆగడాలు విచ్చలవిడిగా జరిగిపోతున్నాయి.

బాధ్యతగల ఉత్తమ పౌరులుగా రూపొందడానికి తగు శిక్షణ పొందవలసిన విద్యార్థి దశను యువకులు దుర్వినియోగం చేయడం ఏ విధంగాచూసినా సమర్థనీయంగా లేదు. వారికి ఇబ్బందులు, అసౌకర్యాలు, వుండవనికాదు. కొన్ని సందర్భాలలో వారికి అన్యాయం జరగడంలేదనికాదు. కాని, వాటిని శాంతనోల్లంఘన చేయకుండానే, శాంతిభద్రతలకు భంగంలేకుండానే పరిష్కరించుకునే మార్గం లేదా అన్నదే ప్రశ్న.

అల్లర్లు జరుగుతున్నప్పుడు తగు చర్యలు తీసుకోవలసినమాట నిజమే కాని, విద్యార్థుల సమస్యలను సానుభూతితో అవగాహన చేసుకొని పరిష్కరించవలసిన బాధ్యత అధికారులపై కూడా వున్నది. ఈ బాధ్యతను వారు సరిగా నిర్వర్తిస్తున్నారా, నిర్వర్తిస్తున్నట్టయితే ఇంత తీవ్ర పరిస్థితి వచ్చేదా అనికూడా అనుమానం కలుగుతున్నది.

విద్యార్థుల సాధక బాధకాలను పరిశీలించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచిదని మొన్న ప్రధాని ఇందిరాగాంధి ఒక సూచన చేశారు. విద్యార్థుల కెట్టి సమస్యలు వచ్చినా, మొగ్గలోనే త్రుంపివేయడానికి ఇది అవసరమే. కాని, రాజకీయ పక్షాలను మాత్రం దానికి దూరంగా వుంచాలనడంలో సందేహంలేదు. రాజకీయ పక్షాలు విద్యార్థుల సమస్యలతో తలదూర్చి రెచ్చగొట్టడంకూడా ప్రస్తుతపు అవాంఛనీయ పరిస్థితుల కొక కారణం. 1964 లో ఒరిస్సాలో జరిగిన విద్యార్థుల అల్లర్లకు ప్రతిపక్షాల బాధ్యత కలదని వాటిని దర్యాప్తుచేసిన ఏకసభ్య సంఘం అభిప్రాయపడడం ఇక్కడ గమనించవలసివుంది.

అయితే, సూచన చేయడంతోనే సరిపెట్టక, అట్టి యంత్రాంగం త్వరలో ప్రతి పట్టణంలో ఏర్పడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించాలి. ఇది జరిగే పనేనా?

రెండు కాళ్ల ఎలుకలు

ఎలుకలేకాదు, మరే జంతువులైనా సరే, తిరుగుబాటు చేయజలిస్తే మానవులు బ్రతకగలరా? "విభజించి పాలించు" అనే సూత్రాన్ని బట్టి జంతువులలో సంఘీభావం ఏర్పడకుండా జాగ్రత్తపడుతూ వుండబట్టిగాని, అవి మూకుమ్మడిగా దండయాత్ర చేస్తే ఇంకేమైనా వుందా?

వెనిస్ నగరంపై మొన్న వేలాది ఎలుకలు దాడిచేశాయట. వాటి పీడనుంచి నగరాన్ని రక్షించడానికి అధికారులు ఆరువందల మంది పోలీసులను సమీకరించవలసి వచ్చిందట.

పూర్తిగా కాదుగాని, కొంత చారిత్రకాధారం కలిగిన ఇటువంటి మరొక సంఘటన 1284 లో జర్మనీలో జరిగిందని చెబుతారు. హామెల్న్ అనే పట్టణంపై కొన్ని లక్షల ఎలుకలు దండయాత్ర చేశాయట. ఒక మాంత్రికుడు పిల్లనగ్రోవి ఊదుతూ, ఆ ఎలుకలన్నీ తనవెంట వచ్చేట్టు చేసి వీజర్ నదిలోకి తీసుకుపోయి వదలిపెడతాడు. ఆ తర్వాత వాడికిస్తామన్నది పోరులివ్వకపోవడం, వాడు ఊళ్లో పిల్లలందరిని తనతో తీసుకుపోయి ఒక గుహలో బంధించడం— అది మిగతా కథ.

మనదేశంలో మనకీ ఎలుకల బాధ వున్నది. మనం పండించే తిండి గింజలలో చాలా భాగాన్ని అవి కాజేస్తున్నాయి.

అయితే, ఇవి నాలుగుకాళ్ళ ఎలుకలు. ఇవికాక, మరొకరకం ఎలుకలు — రెండు కాళ్ళవి — వున్నాయి. ఇవి కూడా మన ఆహార ధాన్యాలలో ఒక పెద్దభాగాన్ని కాజేస్తున్నాయి; గిడ్డంగులలో దాచేస్తున్నాయి; కరువు కాలంలో బయటికితీసి అధిక లాభాలు దోచేస్తున్నాయి.

అసలు ఎలుకల బాధనైనా వదిలించుకోగలమేమో గాని, ఈ రెండు కాళ్ళ ఎలుకలను మాత్రం మనం ఏమీ చేయలేకపోతున్నాము. పోలీసులవల్ల కూడా ఈ పని కావడంలేదు. జ్యూన్ కథలోవలె ఏ మాంత్రికుడైనా రావలసిందేనేమో వీటిని పట్టివేయడానికి!

నిరాడంబరత్వం సుస్థిరతకై అయూబ్ మతం

ఇండియాతో చర్చలను ఎగవేయడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నం ఢిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను ఆశ్చర్యం కలిగించలేకపోయింది. ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను యథాస్థితికి తీసుకురచ్చే ఉద్దేశ్యం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు ఇప్పట్లో వున్నట్టు లేదు. ఇండియాతో అన్నిరకాల సంబంధాలను బంద్ చేసి, ప్రతిపుటన విధానాన్ని కొనసాగించడమే ఇప్పుడు పాకిస్తాన్ వైఖరిగా కనిపిస్తున్నది. మరి, తాష్కెంట్ ఒప్పందానికి అనుగుణంగా ఇండియా చేస్తున్న సుహృద్భావ సూచన లన్నింటికీ "పనేమిటా" అంటున్న పాకిస్తాన్ వైఖరికి ఇంతకంటె అంతరార్థం కనిపించడం లేదు.

పాకిస్తాన్ ఇంతవరకు రెండు ప్రతిపాదనలను మాత్రమే అంగీకరించింది, ఇండో-పాక్ సంఘర్షణ సందర్భంలో తాను స్వాధీనం చేసుకొన్న భారతీయ నౌకలను విడుదల చేయడానికి, అప్పుడు పట్టుకున్న మన వహాయ సామగ్రిని వదిలిపెట్టడానికి అది అంగీకరించింది. సంఘర్షణ పూర్వపు యథాస్థితి నెలకొల్పడానికి అనువుగా ప్రయాణాలపైన, వాణిజ్యంపైన వున్న నిర్బంధాలను తొలగించాలన్న ఇండియా ప్రతిపాదనకు పాకిస్తాన్ ఇంతవరకు సమాధాన మివ్వలేదు.

ఈ ప్రతిపుటన విధానంవల్ల ఉభయ దేశాలలోను ఇంధుమిత్రులు వున్నవారికి చాలాయిబ్బంది కలిగిస్తున్నది. కాని, అయూబ్‌కు ఇదేమీ పట్టినట్టు లేదు. ఇప్పటివిధానంవల్ల అయూబ్‌కు ఒకే దెబ్బకు రెండు పిట్టలు పడుతున్నాయి. మొదటిది. కాశ్మీర్ సమస్యను వేడెక్కేసి దానిపై ప్రపంచదృష్టిని కేంద్రీకరించడం. రెండవది. ఈ ఉద్రిక్తతతో పాక్ ప్రజలను మరికొంత కాలం తొక్కిపట్టడం.

ఇండియాతో సంబంధాలు యథాస్థితికి వస్తే, అది ఇండియాకే లాభకరమని అయూబ్. అయిన పరిహాదాడుల భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. కిందటి సంవత్సరమే కాశ్మీరను బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకొనడానికి పాకిస్తాన్ యత్నించింది. కాని, కుదరలేదు. కాబట్టి ఢిల్లీతో యథాపూర్వ సంబంధాలంటే తన ఓటమిని అంగీకరించడమేనని. కాశ్మీర్ తనలో అభిన్నభాగమన్న ఇండియా వాదానికి సమర్థించడమేనని పాకిస్తాన్ భావిస్తున్నది.

ఇండియాతో యథాపూర్వ సంబంధాలను నెలకొల్పుకొనడం తమ దేశంలో ప్రజాస్వామిక శక్తులకు దోహదం చేయగలదని, ప్రజాప్రభుత్వం కావాలన్న ఆందోళన మరింత అధికం కాగలదనికూడా పాకిస్తాన్ భయపడుతున్నది. దీనికి, యుద్ధం వల్ల అంతరంగికంగా అయూబ్ పరిస్థితి బలహీనపడి, ఈ విషయం ఆయనకు తెలియక పోలేదు. అయినా, తన వ్యక్తిగతస్థానాన్ని బలపరచుకొనడమే అయూబ్ ఉద్దేశ్యం.

కాలాబాగ్ నవాబ్ తొలగింపులో ఆంతర్యం

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ పదవినుంచి కాలాబాగ్ నవాబ్‌ను తొలగించడం ఈ ఎత్తుగడలో ఒక భాగమే. నిజానికి, కాలాబాగ్‌నవాబ్ మితవాది. కట్టో సాహసిక విధానాలు అయనకు గిట్టవి కావు. కిందటి సంవత్సరం ఇండియాతో యుద్ధ సమయంలో దాని విరమణకు ఉద్యమం చేసిన ప్రతిపాదనను కట్టో అయన ఒకరు. మొదట ఈయన అయూబ్ చేతిలో కీలుబొమ్మ. అయినప్పటికీ, ఇటీవల క్రమేణ స్వతంత్ర ప్రవృత్తిని ప్రదర్శించసాగారు.

అలాగే కాలాబాగ్ నవాబ్ తొలగింపు వలెనే అయనస్థానంలో మూసానియామకంకూడా ముఖ్యమైనదే. దీన్నిబట్టి కీలక స్థానాలన్నింటిలోను తన సొంత మనుషులను నియమించాలన్న అయూబ్ ఆదుర్దాను గ్రహించవచ్చు. భుట్టోను, ఆర్థిక మంత్రి షోయబ్‌ను బారసుణగా రాజకీయ పేర్తలను కాక, మామూలు వారిని అయన నియమించారు. ఇటీవల కొన్ని వారాలలో అయన అరడజనుమంది ప్రభుత్వ కార్యదర్శులను తొలగించారు. వారి స్థానంలో తనపట్ల భక్తి విశ్వాసాలు గలవారినే నియమించారు. ఉదాహరణకు, ఇప్పటి పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి అయూబ్‌కు మాజీ ప్రధాన అంతరంగిక కార్యదర్శి.

కీలక స్థానాలలో కేవలం తన మనుషులను నియమించినంత మాత్రాన ప్రయోజనం వుండదని అయూబ్‌కు తెలుసు. ప్రభుత్వంలో అభ్యుదయ కాముక శక్తులుండాలన్న దోరణిలో ప్రజలు ఆలోచించకుండా చేయాలన్న సమయం అయనకు తెలుసు. ఇక్కడే కాశ్మీర్ సమస్య అయనకు చక్కగా ఉపకరిస్తుంది. కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి వ్యక్తిగతంగా తనకు అత్యధికమైన అధికారాలు కావాలని అయన అడగవచ్చు.

కాగా, ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన వైదేశిక వ్యవహారాల అయూబ్ ఎత్తుగడలో భాగమనే చెప్పవచ్చు. ప్రజలలో మనోస్థైర్యాన్ని కలిగించడానికే గాక, కాశ్మీర్ సమస్యపై తమ "దృఢనిశ్చయాన్ని" వ్యక్తం చేయడానికి కూడా ఇవి వుద్దేశించబడ్డాయి. కుమారమంగళం - యాహ్యాఖాన్ సమావేశంవల్ల పరిహద్దులలో ఉద్రిక్తత వదలింది. పాక్ సేనలు తమ యథాస్థానాలకు ఉపసంహరించుకోబడుతున్నాయి. రెండు దేశాల సేనాదళ మధ్య "హాట్‌లైన్" కూడా ఏర్పడుతున్నది. అయితే, ఇప్పటి తీవ్రతలో రావల్పిండి దీన్ని వుపయోగించుకోగలదన్నది అనుమానం.

అయూబ్ ఆలోచనా ధోరణి

ప్రస్తుతానికి ఇండియాపై దాడి సాగించడం మంచిదికాదని అయూబ్ అభిప్రాయం. అందువల్ల కాశ్మీర్‌లో అల్జీరియాలో పరిస్థితి వంటిదాన్ని సృష్టించాలని అయన ప్రయత్నం. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ముజాహిద్‌లను గెరిల్లా పద్ధతులలో శిక్షణనిస్తున్నారు. కిందటి నెలలో వీరిలో కొందరు కాశ్మీర్‌లో ప్రవేశించాలని యత్నించారు. కాని, ప్రజల సహాయంతో సైనికులు వీరిని పట్టివేశారు. ఇలాంటి సాహసిక విధానాలకు ఉద్యమించవలదని ఢిల్లీ ఇప్పటికే పాకిస్తాన్‌కు హెచ్చరించింది. లండన్‌లో నిందు సందర్భంలో పాక్ విదేశాంగ మంత్రికి ఇండియా విదేశాంగ మంత్రి స్వర్ణసింగ్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పారు.

ఈ విషయంలో ఇండియా వైఖరి సుస్పష్టం. కాశ్మీర్‌లో అల్జీరియా పద్ధతిని సృష్టించడానికి ప్రయత్నం జరిగితే, దాన్ని ఇండియా తీవ్రంగా ప్రతిఘటిస్తుంది. ఈ సందర్భంలో మన వైఖరి న్యాయార్క్‌లో గ్రోమికోకు, ఢిల్లీలో ఏర్పాటినకు వివరించబడింది. వారిద్దరు ఇండియా వైఖరిని హర్షించారు, వీరిద్దరు పాకిస్తాన్ వైఖరిని తమ విధానాన్ని తెలిపారు. పాకిస్తాన్ ఎంతగా కవ్వించినా, తాష్కెంట్ మహృద్భావానికి కట్టుబడి వుండవలసిందిగా ఇండియాకు మాస్కో వలహా చెప్పింది. పాకిస్తాన్‌తో చర్చలకు ఇండియా చేస్తున్న ప్రయత్నంవల్ల కూడా అది హర్షం తెలిపివుంది. తాష్కెంట్‌లో కాశ్మీర్ సమస్యపై ఎలాంటి అంగీకారం కుదరకపోయినప్పటికీ, ఏ సమస్యనైనా చర్చతో పరిష్కరించడానికి తన సంపీడకమ ఇండియా తెలిపింది. కాశ్మీరను పాకిస్తాన్‌కు ఇవ్వడానికి ఇండియా ముందుగా అంగీకరించాలని పాకిస్తాన్ పట్టుదల. అయితే, తన ఆస్తిని కాపాడుకునే శక్తి ఇండియాకు వున్నదని పాకిస్తాన్ గుర్తించాలి. పాకిస్తాన్ తాను తన్న దెబ్బలమీద కోలుకొని వుండవచ్చు. కాని, ఇండియా కూడా చేతులు ముడుచుకుని కూర్చోలేదు.

నవభారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర

నెహ్రూ తరంలో ప్రపంచం మంచికో, చెడుకో అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తోంది. తమ ఒక్క దేశాన్ని మాత్రమే కాక ప్రపంచంలోని అన్ని దేశాల పండితుల సౌభాగ్యాలను దృష్టిలో పెట్టుకొని కృషిచేయడంలో నెహ్రూ మార్గదర్శి.

జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిత్వానికి పైన్నకణాలేపదర్శనం. మానవజాతికి స్వేచ్ఛను సంపాదించడానికి, మానవ జాతి గౌరవాన్ని పరిరక్షించడానికి నెహ్రూ తన యావజ్జీవితం కృషిచేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ ప్రథమ స్థానం వహించగా నెహ్రూ ద్వితీయ స్థానాన్ని అలంకరించారు. భారతీయుల ఆశయాలకు నెహ్రూ చిహ్నం వంటివారు. సంవత్సరుటుంబంలో జన్మించి హారోలోను, కేంబ్రిడ్జిలోను విద్యాభ్యాసంచేసి, భోగలాలస జీవితాన్ని గడిపిన నెహ్రూ తన ప్రజలను దారిద్ర్యం నుంచి, అజ్ఞానం నుంచి, దాస్యం నుంచి విముక్తి చేయడానికి సామాన్య పౌరులవలె అతనాధారమైన మార్గాన్ని అనుసరించి భారతమాతను దాస్యశృంఖలాలనుంచి విముక్తి చేయడానికి నడ్డ, అహింసల ద్వారా సుదీర్ఘమైన పోరాటాన్ని జరపడం కొందరికి ఆశ్చర్యంగానే కనిపించవచ్చు.

యుద్ధం అయన మనస్సును ఎంతో కలచివేసింది. తరువాత తపస్వియదర్శితలో నెహ్రూ ఇలా వ్రాసుకొన్నారు: "నామనస్సంతా జాతీయ భావాలతో నిండిపోయింది. భారతదేశం, ఇతర ఆసియా దేశాలు యూరోపియన్ పాలన నుంచి విముక్తి పొందాలన్నదే నా ఆశయం. ఖద్దరాధారిపై భారత స్వాతంత్ర్యంకోసం వీరోచిత పోరాటాలు జరపాలని కలుకుంటూ వుండేవాడిని".

జవహర్‌లాల్ తన 15వ ఏట విద్యాభ్యాసం కోసం ఇంగ్లండు వెళ్ళారు. 1966-1907 వ సంవత్సరమంతా స్వరాజ్యం — స్వపరిపాలనఅన్న వివాదం భారత ప్రజల హృదయాంతరాలలోమారుమ్రోగింది. లార్డ్ కర్జన్ తలపెట్టిన బెంగాల్ విభజన దేశ ప్రజలలో ఆగ్రహావేశాలను రేకెత్తించింది. దేశీయ పరిశ్రమను ప్రోత్సహించాలనే ఉద్యమం దేశం నలుమూలలా వ్యాపించింది. ఈ సందర్భంలోనే శ్రీ నెహ్రూతో నూతన అధ్యాయం ప్రజ్వలింపజేశాయి. అయన అప్పుడు హారోలో వుండడంవల్ల ఈ విషయాలు ముట్టుకోవడానికి ఒక మిత్రుడు కట్టెపట్టు కనిపిస్తాయి. ఒక వంక కాంగ్రెసు వ్యవహారాలను చూస్తూనే రైతు సమస్యలపై దృష్టి మళ్ళించారు. ఇంచుమించుగా అయన దేశమంతటా పర్యటించారు. 1930 నాటికే జాతీయ నాయకులలో గాంధీజీ తరువాత రెండవస్థానం నెహ్రూదేనని యావత్ భారతజాతి గుర్తించింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమైనప్పుడు తలపైకెత్తిన వాణిజ్యం గురించి అయన ఎంతో కలతచెంది. పాలిశాన్ని అణచివెయ్యడంలో భారతదేశం కూడాపాల్గొనాలని. అయితే యుద్ధ విరమణానంతరం భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తే మాత్రమే భారత ప్రజలు ఆ ఉద్యమంలో పాల్గొంటారని నెహ్రూ ప్రతిపాదించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. యుద్ధకాలంలో భారత జాతీయోద్యమం ముందంజ వేసింది. పాత వ్యవస్థను నష్టపరచి చెప్పడమే భారత దేశ ధ్యేయమని నెహ్రూ వక్కాణించారు. 1935 లో యుద్ధం ముగిసింది. పాతస్థానాలను ఆక్రమించడానికి అనేక కొత్త శక్తులు విజృంభించాయి. బ్రిటిష్ ప్రభుత్వం యథార్థ పరిస్థితిని గుర్తించి కొన్ని ఇతర దేశాలపై తన ఆధిపత్యాన్ని వదులుకోక తప్పింది కాదు.

జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి తొలి ప్రధానమంత్రి అయ్యారు. 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి స్వాతంత్ర్య శుభోదయ సమయంలో అయన పార్లమెంటులో "అనేక సంవత్సరాల క్రిందట దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి తీరాలని ప్రతిజ్ఞ తీసుకొన్నాం. ఆ ప్రతిజ్ఞ తీరనది నెరవేరింది. ఈ మహత్తర ప్రయత్నంలో భక్తివిశ్వాసాలతో మాతో చేరుతూ కలవలసిందిగా ప్రజా ప్రతినిధులుగా భారత ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నాము. భారత ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించడానికి, నవభారత నిర్మాణానికి మనమందరం కృషిచేయాలి" అన్నారు.

నెహ్రూ శాంతిప్రియుడు. అలీనవిధానాన్ని అనుసరిస్తూ అన్ని దేశాలతో స్నేహాన్నే అయన కోరాడు. దిక్కరాజ్యసమితి మానవజాతి శాంతి సాధన కృషికి పరమోత్తమమైన సాధనం. 1945 అక్టోబరు 24 న సమితి నెలకొల్పబడినప్పటి నుంచి నెహ్రూ ఆ ప్రపంచ సంస్థను బలపరచుతూ వచ్చారు. 1963 ఆగస్టులో అణ్వస్త్రపాటన పరీక్ష నిషేధపు ఒప్పందంపై మూడు అగ్రరాజ్యాలు సంతకాలు చేసినప్పుడు ఆ ఒప్పందాన్ని బలపరచిన ప్రభుత్వాధినేతలలో నెహ్రూ మొట్టమొదటివారు.

18 సంవత్సరాలు భారతజాతిని ముందుకు నడిపించిన మహనీయుడు అయన. అయనను గురించి మహాత్మాగాంధి ఒక సందర్భంలో ఇలా అన్నారు: "నెహ్రూ ఎంతో తొందరపాటు మనిషి కొంతమంది అంటారు. ప్రస్తుత పరిస్థితులలో అయనలో వున్నదన్న ఈ లక్షణం భూషణం వంటిది. యోధుడిలో వుండవలసిన దారవ, పటుత్వ స్ఫూర్తి అయనలో వున్నాయని అంగీకరిస్తే పరిపాలనాదక్షత అన్న పూర్వత లక్షణం కూడా అయనలో విడిగా వుండవని ఒప్పుకోక తప్పదు."

(మొన్న ఢిల్లీలో జరిగిన "ఆధునిక ప్రపంచంలో జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర" అన్న గోష్ఠిలో చరిత్రకారుడు ప్రొఫెసర్ అర్నాల్డ్ టాయన్‌బీ చేసిన ప్రసంగమే ఈ వ్యాసరూపం.)

వార్తలలోనివ్యక్తి

శ్రీ మనుభాయ్

రూపాయి విలువ తగ్గింపును జాతీయ ప్రయోజన సాధనకై మొదటగా విని యోగించుకున్న మనత మన విదేశవాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ పంచోలీలాల్ షాకే చెందాలి. కేవలం రూపాయి విలువ తగ్గింపు వల్లనే మన ఎగుమతి దిగుమతులలోని వ్యత్యాసం పరిహరించబడదని భావించడం ఆత్మహత్యా సదృశమని, ఇలా భావిస్తున్నవారు ప్రభుత్వంలోనే కొందరు వున్నారని ఆయన మొన్న ప్రభుత్వ శాఖలకు పంపిన సర్క్యులర్ ప్రధానంగా ఆర్థిక శాఖను వుద్దేశించినట్టిదే.

శ్రీ షా నిర్భీకత్వానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి పేరు పొందినవాడు. ఒకసారి పోర్టుఫోలియో మార్పు విషయంలో ప్రధాని నెహ్రూతోనే పేచీపెట్టినని, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయడం, చివరికి నెహ్రూయే ఆయనతో రాజీ పడడం అందరికీ తెలిసిన విషయమే.

శ్రీ మనుభాయ్‌షా సాంకేతిక రంగానికి చెందినవాడు. ఆయన 1915 నవంబర్ 1 వ తేదీన గుజరాత్‌లో జన్మించారు. బరోడా కాలేజీలో బి.ఎస్.సి. (ఆనర్స్) డిగ్రీని తీసుకున్నతరువాత బొంబాయిలో విజ్ఞానశాస్త్రాలకు ఇన్‌స్టిట్యూట్ అప్లైడ్సులో ఎమ్.ఎస్.సి. (టెక్నాలజీ) డిగ్రీ స్వీకరించారు. రాజకీయాలలో ప్రవేశించేముందుఆయనవున్నెండు సంవత్సరాలపాటు ఢిల్లీ వస్త్రాల మిల్లులో ఉన్నత సాంకేతిక పదవిని నిర్వహించారు, సౌజన్యశీలి అవతరించినప్పుడు ఆయన ఆంధ్రరాష్ట్రంలో ఆర్థికమంత్రి పదవిని స్వీకరించారు.

శ్రీ షా లోని చురుకుదనం, పరిపాలనా దక్షత, సోషలిస్టు భావాలు శ్రీ నెహ్రూను ఆకర్షించగా, 1956 ఏప్రిల్‌లో ఆయనను కేంద్రంలో పారిశ్రామిక అభివృద్ధిశాఖ మంత్రిగా నియమించారు. కొన్ని నెలల తరువాత ఆ శాఖకు భారీ పరిశ్రమల శాఖ అని పేరు మార్చారు. ఆ తరువాత 1957 నుంచి 1962 వరకు ఆయన పరిశ్రమల మంత్రిగా వున్నారు. ఇప్పుడు ఇండియా విదేశ వాణిజ్య మంత్రి.

శ్రీ షా స్వతంత్ర భావాలవల్ల ఆయనకు తరచుగా ఇతర శాఖల మంత్రులతో వివాదాలు వస్తూ వుంటాయి. సోషలిస్టు దేశాలతో ఇండియా హెచ్చుగా వాణిజ్యం జరిపాలని ఆయన అభిప్రాయం.

వచ్చే నవంబర్ ఒకటవ తేదీకి శ్రీ షాకు 51 సంవత్సరాలు నిండి 52 వ సంవత్సరం వస్తుంది.

— టి

శ్రీ ఎం. వి. దాగ్లా

బొంబాయి, అక్టోబర్ 5— కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. వి. దాగ్లా సంతృప్తికరంగా కోలుకొన్నారు. ఆయన కిందటి నెలలో హృద్రోగం రాగా ఇక్కడి నర్సింగ్ హోంలో చేరి చికిత్స పొందారు.

శ్రీ దాగ్లా రేపు నర్సింగ్‌హోం నుంచి బొంబాయిలోని తన గృహానికి వెడతారు. ఆయన కొన్నిరోజులు బొంబాయిలోనే వుండి తర్వాత ఢిల్లీ వెడతారు.

ఒరిస్సా కాంగ్రెసులో సమైక్యసాధన కృషి

శ్రీ విజయకుమార్ పాణి రాజీ ప్రయత్నాలు ఫలించగలవని ముఖ్యమంత్రి ఆశాభావం

భువనేశ్వర్, అక్టోబర్ 5—

"తరతకు, తిరుగుబాటు మంత్రులకు" మధ్య "అపోహలను" తొలగించడానికి "సామరస్యం సాధనకు" ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విజయకుమార్ పాణి కృషిచేస్తున్నట్టు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి నిన్న వెల్లడించారు.

శ్రీ సదాశివ త్రిపాఠి పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ విజయకుమార్ పాణి ప్రయత్నాలు చరమదశకు వచ్చినట్టు తెలిపారు.

ఎట్టి దుర్ఘటన జరగకపోయినపక్షంలో "తరతకు, తన మంత్రులకుమధ్య హృదయాల సమైక్యత" రూపొందగలదని ఆయన అన్నారు.

ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నిన్న ముఖ్యమంత్రితో రెండు పర్యాయాలు చర్చలు జరిపారు.

ఇంతకుపూర్వం శ్రీ పాణి శ్రీ బిజు పట్నాయక్‌తో సంప్రదింపులు జరిపారు. శ్రీ పాణితో పాటు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గపక్షుడు శ్రీ మోతీలాల్ త్రిపాఠికూడా చర్చలలో పాల్గొన్నారు.

శ్రీ బిజు పట్నాయక్‌తో గంటకుపైగా సంప్రదింపులు జరిగాయి.

నిన్న ఉదయం శ్రీ పాణి ఒరిస్సా గవర్నరును కలుసుకొని ఆయనతో అరగంట చర్చలు జరిపారు. శ్రీ పాణితో చర్చలు జరిపిన తరువాత గవర్నరు ముఖ్యమంత్రి వి కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం కూడా ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠితో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఉత్కళ కాంగ్రెసు అధ్యక్షులు కూడా హాజరయ్యారు.

ముఖ్యమంత్రితో చర్చల అనంతరం శ్రీ పి. సుబ్రహ్మణ్యం శ్రీ బిజూ పట్నాయక్‌ను కలుసుకొని మాట్లాడారు.

శ్రీ సుబ్రహ్మణ్యం భువనేశ్వర్ నుంచి కలకత్తా వెళ్ళడానికి ముందు మరొక పర్యాయం శ్రీ త్రిపాఠిని కూడా కలుసుకొన్నారు.

ఒక ప్రశ్నకు ఒరిస్సా ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, శ్రీ పి. సుబ్రహ్మణ్యం ఇక్కడకు "రాజకీయ యాత్ర" జరపలేదని, "అయితే పాత కాంగ్రెసువాదులుగా మేము ఒరిస్సాలో పార్టీ వ్యవహారాలను గురించి చర్చించాము" అని అన్నారు.

ప్రేమడు ప్రమాదంలో ట్రేడ్ యూనియన్ నాయకుని స్మృతి

జలంధర్ సమీపంలో

జలంధర్, అక్టోబర్ 5— ఇక్కడకు 14 మైళ్ళ దూరంలోవున్న వగ్వారా జూట్ మిల్లు ఎదుట నిరాహారదీక్ష జరుపుతున్న ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ రాధాకృష్ణ, శ్రీ లాడిలాల్‌ను నిన్న ఇక్కడ జరిగిన ఒక ప్రేమడు ప్రమాదంలో వెంటనే మరణించారు.

శ్రీ రాధాకృష్ణ పేర ఒక పార్సెలు వచ్చినదని, అయన ఆ పార్సెల్‌ను తీసుకొన్న కొంతసేపటికి ఆ పార్సెల్‌లో ప్రేమడు పేలిందని తెలుస్తున్నది. తొమ్మిది మందికూడా ఈ సంఘటనలో గాయాలు తగిలాయి. వారిలో కొందరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

అమృత్‌సర్ సమీపంలోని చహేర్తా నుంచి ఈ పార్సెల్ వచ్చింది.

ఈ సంఘటన జరిగిన వెంటనే మిల్లు కార్మికులందరు సమ్మె చేయడం ప్రారంభించారు.

ప్రేమడు ప్రమాదాన్ని గురించి ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు.

ఇండోనేసియాలో కమ్యూనిస్టుల విఫల తిరుగుబాటు

మొట్టమొదటి సారిగా సుకర్నో ఖండన

సింగపూర్, అక్టోబర్ 5— ఇండోనేసియాలో గత అక్టోబరులో జరిగిన కమ్యూనిస్టుల విఫల తిరుగుబాటును ప్రెసిడెంటు సుకర్నో ఎట్టకేలకు ఖండించినట్లు జకార్తా రేడియో నేడు తెలియజేసింది.

ఇండోనేసియా సాయుధదళాల 21వ వార్షికోత్సవంలో ప్రెసిడెంట్ సుకర్నో ప్రసంగిస్తూ తిరుగుబాటును కమ్యూనిస్టులు చేసిన యత్నం ఇండోనేసియా విప్లవానికి వెన్నుపోటు అని వివరించినట్లు ఆ రేడియో పేర్కొన్నది.

సైనికులు, విద్యార్థులు ఎంతగా వత్తిడి చేసినప్పటికీ ఆ విషయం తిరుగుబాటును ఖండించడానికి ప్రెసిడెంటు సుకర్నో ఇన్నాళ్ళు తటస్థంగా వుండాలి.

లూనా-11 పరిశోధనకృషి పరిసమాప్తి

మాస్కో, అక్టోబర్ 5— చంద్రమండలం చుట్టూ పరిభ్రమిస్తున్న లూనా-11 ఉపగ్రహం తన పరిశోధన కార్యక్రమాన్ని పూర్తిచేసింది. అది 277 ప్రదక్షిణాలు జరిపింది.

రష్యా ఈ ఉపగ్రహాన్ని ఆగస్టు 24 వ తేదీన ప్రయోగించింది.

ఈ ఉపగ్రహం అక్టోబర్ ఒకటవ తేదీన తన చివరి విద్యుదయస్కాంత్రి యూనిట్‌ను వినియోగించింది. అది మొత్తం 137 సార్లు భూమికి సమాచారాన్ని పంపింది.

లూనా - 11 విశేషమైన శాస్త్రీయ సమాచారాన్ని అందజేసినట్టు సోవియెట్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

చంద్రమండలం చుట్టూ ఉపగ్రహంద్వారా ప్రదక్షిణలకు సమగ్రతను చేకూర్చడం ఈ ప్రయోగం ప్రధాన లక్ష్యం. చంద్రమండల ఉపరితలం పరిస్థితిని పరిశోధించడానికి కూడా ఇది తోడ్పడింది.

"జపాన్‌పై చైనా దాడి జరిపే అవకాశం లేదు"

శ్రీ యుజిరో ఇసేకా ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— చైనా అణుయుద్ధ ప్రమాదకరంగా పరిణమించినదని, అయితే జపాన్‌పై చైనా ప్రత్యక్షంగా దాడికి వచ్చే ప్రమాదమేమీ లేదని ఇండియాలో జపాన్ రాయబారిగా నియమితులైన శ్రీ యుజిరో ఇసేకా నిన్న ఇక్కడ చెప్పారు.

"మా దేశం అణ్వస్త్రాలతో బాగా అభివృద్ధి చెందినదే కాబట్టి మాపై దాడి చేయడానికి చైనా సాహసించగలదని నేను అనుకొనడం లేదు" అని ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు.

పాకిస్తాన్‌కు సింధు నదీజలాల సప్లయి

సక్రమంగా జరగలేదని కమిషన్ సమావేశంలో రావల్పిండి పిర్యాదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5—

రావి, బియాస్, సట్లెజ్ నదులనుంచి 1965 సెప్టెంబర్, 196 జనవరి మధ్యలో నీటిని సప్లయిచేయడానికి సంబంధించిన కొన్ని సమస్యలను గురించి వారంరోజులుగా ఇక్కడ జరిగిన శాశ్వత సింధునదీ జలాల కమిషన్ సమావేశంలో పాకిస్తాన్ ప్రస్తావించినట్టు తెలియవచ్చింది.

శాశ్వత సింధునదీ జలాల కమిషన్ సమావేశం నిన్న ఇక్కడ ముగిసినది.

పాకిస్తాన్ ఫిర్యాదుచేసిన కాలంలో ఇండో-పాకిస్తాన్ సంఘర్షణవల్ల ఉభయ దేశాల మధ్య సంబంధాలు చెడిపోయినవి.

దీనివల్ల నదీజలాల సప్లయి విషయంలో పరస్పరం సహకారం అందజేసుకొనడం సాధ్యపడలేదు.

ఈ సంవత్సరం మార్చినెలలో నదీజలాల సప్లయికి సంబంధించిన సహకారం పరస్పరం తెలియజేసుకొనడం జరిగినది.

పాకిస్తాన్ ఫిర్యాదును కమిషన్ వచ్చే సమావేశంలోచర్చిస్తుంది. 1967 జనవరి చివరివారంలో ఆ సమావేశం పాకిస్తాన్‌లో జరుగుతుంది.

ఢిల్లీలో జరిగిన కమిషన్ సమావేశం సుహృద్భావ వాతావరణంలో ముగిసినట్టు తెలుస్తున్నది.

1966-67 లో ఇండియా, పాకిస్తాన్‌లలో పరిశీలకులద్వారా పర్యటనకు సంబంధించిన కార్యక్రమాన్ని ఢిల్లీ సమావేశంలో ఆమోదించారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి శ్రీ ఖలీల్-ఉర్-రహమాన్, ఇండియా ప్రతినిధివర్గానికి శ్రీ పి. ఆర్. ఆహూజా నాయకత్వం వహించారు.

పౌరులకు రైఫిల్ శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని నిర్వహించడానికి మైసూరు ప్రైవేటు బోర్డు ఒప్పుకుంటే బెంగుళూరు వార్త

ఢిల్లీలో అఖిలభారత సంస్కృత సాహిత్య సమ్మేళనం స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి రాధాకృష్ణన్. ఆయన కుడి ప్రక్క ఆసీనులైన వారు బరోడా మహారాజా ప్రతాప్‌సింగ్ రావ్ గైక్వాడ్

అవినీతి నిర్మూలన కృషి

ప్రజలకు శ్రీ హుమాయూన్ కబీర్ విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబర్ 5— అవినీతి నిర్మూలన సమూలంగా నిర్మూలించాలని, "విలువైన ప్రజల" ప్రయత్నం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర మాజీమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నిన్న విజ్ఞప్తి చేశారు.

విస్పష్టికత, సత్యం, న్యాయం ప్రాతిపదికపై ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు కృషి చేయాలని ఆయన ఆశ్చర్యపోయారు.

హుగ్లి జిల్లాలో బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుల సందర్శనలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ఆయన మాట్లాడుతూ అవినీతిని ప్రజలు వెంటనే నిర్మూలించాలని, "అవినీతికి అలవాటుపడిన జాతి ఎక్కువ కాలం మనగలదు" అని అన్నారు.

కాంగ్రెసు అవినీతిని ప్రోత్సహిస్తున్నదని అందుచేత అధికారం నుంచి కాంగ్రెసును తొలగించాలని ఆయన కోరారు. అన్నిరకాల అన్యాయాలు, విరుద్ధ విధానం నుంచి ప్రజలకు విముక్తి ప్రసాదించడానికి కాంగ్రెసును అధికారం నుంచి తొలగించాలని ఆయన పేర్కొన్నారు.

అవినీతిపరులకు కాంగ్రెసులో స్థానం వున్నదని, నీతి, నిజాయితీగలవారిని నిర్బంధంలో వుంచుతున్నారని ఆయన విమర్శించారు.

అతివాద పార్టీలు వచ్చే ఎన్నికలలో అధికారానికి వచ్చినపక్షంలో అవినీతిపరులెవరు అధికార పదవులలో వుండరని ఆయన అన్నారు.

బంగ్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ మాట్లాడుతూ అధికార కాంగ్రెసు కొపిటిల్లుతో రహస్య ఒప్పందాన్ని తుడుచుకున్నదని, వారికి వశపోయం చేయగలమని ఆశ కలిగిస్తోందని అరోపించారు.

వచ్చిన బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ మాట్లాడుతూ దళితులకు, పేద వారికి మధ్య అసమానత హెచ్చినదని అన్నారు. గుప్త పథం పెరికి తీసుకరావడానికి నోట్ల విలువను తగ్గించవచ్చునని ఆయన మాటించారు.

మహాత్మాగాంధి 97 వ జయంత్యుత్సవం సందర్భంలో ఢిల్లీలో

ఆయన సమాధికి పుష్పాంజలి సమర్పిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

కాశ్మీర్ మంత్రి కుమారుల అరెస్టు

జమ్మూ, అక్టోబర్ 5— ఇక్కడొక చర్చి ఆవరణలో అక్రమంగా ప్రవేశించిన కారణంపై కాశ్మీర్ పురావాసాల మంత్రి శ్రీ త్రిలోచన్ కుమార్ కుమారులిద్దరిని నిన్న ఉదయం పోలీసులు అరెస్టు చేశారు.

ఆ ఇద్దరిపై చర్చి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఒక వారం రోజులక్రితం జమ్మూ విద్యార్థులు పురావాస శాఖామంత్రి కుమారుల "అక్రమ చర్య"పట్ల నిరసనగా ప్రదర్శన జరిపారు.

తన కుమారులు నిజంగా దోషులైతే ఎట్టి దర్యాప్తునైనా తీసికొనవచ్చునని అధికారులకు మంత్రి స్పష్టంగా చెప్పారు.

వియత్నాం పోరాటంలో కమ్యూనిస్టులకు నష్టాలు

400 మంది చనిపోవడమో, పట్టుపడడమో జరిగినట్టు అమెరికన్ సైనిక ప్రతినిధి వెల్లడి

సైగాన్, అక్టోబర్ 5—

సైగాన్‌కు ఉత్తరంగా మూడువందల మైళ్ళ దూరంలో మూడు నాల్గు తేదీలలో జరిగిన భీషణ పోరాటంలో నాల్గువందల మంది కమ్యూనిస్టులు చనిపోవడమో, పట్టుబడడమో జరిగినదని అమెరికా సైనిక ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

థ్రిఎన్స్ నదీ లోయలోని కొస్తా ప్రాంతంలో అమెరికన్ వైమానికదళం వారు గత 48 గంటలలో 271 మంది ఉత్తరవియత్నాం, వియత్కాంగ్ సైనికులను చంపివేసినట్టు తెలియజేశారు. ఈ పోరాటం సందర్భంలో మరి 131 మంది కమ్యూనిస్టులు ఖైదీలుగా పట్టుబడినారని కూడా ఆయన తెలియజేశారు.

కమ్యూనిస్టులను వెనుకకు నెట్టివేయడం జరిగినదని, అక్కడ పొంచివున్న దక్షిణ కొరియా, దక్షిణవియత్నాం సేనలు గెరిల్లాలను హతమార్చినవని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా వైమానిక దళం పైలట్లు నాపామ్ బాంబులువేసినట్టు కూడా ఆయన చెప్పారు.

ఉత్తరవియత్నాం సైనికుల అక్రమప్రవేశం

ఉత్తర, దక్షిణ వియత్నాంల మధ్యగల విస్పష్టమైన మండలం మీదుగా ఉత్తర వియత్నాం సైనికులు, పౌరులు పెద్ద ఎత్తున దక్షిణ వియత్నాంలోకి దొంగుకొని వస్తున్నట్టు సైగాన్‌లోని అధికారవర్గాలవారు వెల్లడించారు.

అమెరికా రక్షణ మంత్రి మెక్ నమారా వచ్చేవారంలో ఉక్కడకు వచ్చినప్పుడు చర్చించనున్న ప్రధాన సమస్యలలో ఉత్తర వియత్నాం సైనికుల అక్రమ ప్రవేశం ఒకటని కూడా ఆ వర్గాలవారు చెప్పారు.

రక్షణ మంత్రి మెక్ నమారా పర్యటన తర్వాత దక్షిణవియత్నాంలో అమెరికా సేనలను పెంచగలరని, ఎక్కువ సొమ్మును కేటాయించగలరని అనుకొంటున్నారు.

దక్షిణవియత్నాం ఆరోగ్య మంత్రి రాజీనామా

తన సహచరుణ్ణి ఒకని అరెస్టు చేసినందుకు నిరసనగా దక్షిణవియత్నాం ఆరోగ్య మంత్రి తన పదవికి రాజీనామా చేసినట్టు నిన్న ఇక్కడ విశ్వసనీయ వర్గాలవారు వెల్లడించారు.

18 మాసాల క్రితం ప్రధాని గయెన్ కావో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసినప్పటినుంచి రాజీనామా చేసిన మొదటి మంత్రి ఈయనే.

చైనా విదేశాంగమంత్రి చెన్ యీ ప్రకటన

హాంకాంగ్, అక్టోబర్ 5— వియత్నాం నుంచి అమెరికా సేనలను ఉపసంహరించుకొనేవరకు వియత్నాం సమస్య కాంతియుత పరిష్కారానికి చర్చలు జరపడంగాని జెనీవా ఒప్పందాలను అమలు జరపడంగాని జరిగేలోపలి చైనా విదేశాంగమంత్రి చెన్ యీ నిన్న ప్రకటించారు.

మనీలా శిఖరాగ్రసభ 28 వ తేదీకి వాయిదా

మనీలా, అక్టోబర్ 5— వియత్నాం సమస్య పరిశీలనకు ఏడు రాజ్యాల శిఖరాగ్రసభ అక్టోబర్ 28వ తేదీన జరుగుతుందని ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ ఫెర్డినాండ్ మార్కోస్ నిన్న రాత్రి ప్రకటించారు.

ముందు నిర్ణయించిన ప్రకారం ఇది అక్టోబర్ 18వ తేదీన ప్రారంభం కావలసి వుంది.

ఈ శిఖరాగ్రసభకు ముందు విదేశాంగ మంత్రులు లేక విదేశాంగశాఖ కార్యదర్శుల సమావేశం జరుగుతుంది.

ఆహార సమస్యపై ఆందోళన సాగిస్తున్న సందర్భంలో తంజావూరు జిల్లాలో ప్రతిపక్షాలు నిర్వహించిన "బంద్" ఉద్యమం మొత్తంమీద ప్రశాంతంగా జరిగినట్టు వార్తలు వస్తున్నాయి.

చాంబ్, హీరానగర్ ప్రాంతాలలో పాక్ అతిక్రమణలు

జమ్మూ రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీనగర్, అక్టోబర్ 4— గత సంవత్సరం జరిగిన ఇండో-పాక్ సంఘర్షణ తరువాత జమ్మూ రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాలైన చాంబ్, హీరానగర్ లోపలికి పాకిస్తాన్ అక్రమంగా నాలుగు సార్లు ప్రవేశించినట్టు కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్ నిన్న రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు.

రక్షణ వ్యవహారాలకు సంబంధించిన విషయం కనుక పాక్ ఉల్లంఘనల విషయమై ఇంకా వివరాలు అందజేయడం సాధ్యం కాదని శ్రీ సాదిక్ చెప్పారు.

జమ్మూ రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాలను త్వరితగతిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని కాశ్మీర్ ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధర్ తెలియజేశారు.

ఆయుధాల ఉత్పత్తిలో ఆర్డినెన్స్ కార్మికుల ప్రతిభ

సైనిక సిబ్బందిలో విశ్వాసాన్ని కలుగజేసినట్టు రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5—

ఆధునిక ఆయుధాల ఉత్పత్తి విషయంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కార్మికులు, అధికారులు ప్రదర్శించిన అద్భుతమైన శక్తి సామర్థ్యాలు సైనిక సిబ్బందిలో ఎంతో విశ్వాసాన్ని కలుగజేసినట్టు కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న పేర్కొన్నారు.

అఖిల భారత ఆర్డినెన్సు ఫ్యాక్టరీల నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం వైశ్వార్షిక మహాసభకు ఇక్కడకు 20 మైళ్ళదూరంలో వున్న మురాద్‌నగర్ వద్ద ఆయన నిన్న ప్రారంభోత్సవం చేస్తూ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కృషి ద్వారా సైనిక పరికరాల విషయంలో దేశం స్వయం సమృద్ధిని సాధించే దశకు ఎదిగినదని అన్నారు.

సరిహద్దులో దీర్ఘకాలిక శత్రుదాడి ప్రమాదం వుండడం దృష్ట్యా రక్షణ పరికరాల విషయంలో ఇండియా స్వయంసమృద్ధిని సాధించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఈ లక్ష్యసాధనకు ప్రభుత్వం చర్యలు తీసికొన్నదని శ్రీ చావన్ వివరించారు.

గాంధియన్ విధానం సుస్పష్టమైనదని, చైనా, పాకిస్తాన్‌లతో సహా అన్ని దేశాలతో స్నేహంతో మెలగాలని బాంధిస్తున్నదని ఆయన వివరించారు.

అయితే ఏ దేశం, చైనా లేదా పాకిస్తాన్ గాని తన అభిప్రాయాలను మనపై రుద్దడానికిగాని, దురక్షణ సాధించడానికి గాని ఇండియా సమ్మతించదని ఆయన హెచ్చరించారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కార్మికుల కోర్కెలను సాధ్యమైనంత వరకు ప్రభుత్వం సమ్మతించగలదని, దేశంపై పడిన భారాన్నికూడా కార్మికులు గుర్తించి నిరక్షణ విషయంలో సర్వసన్నద్ధస్థితి కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడినదని కృష్ణా ఉత్సవమైన కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థ సంస్థాగతంగా బలపడుతూ వస్తోంది. 19 మందిలోను 18 మందిని కేంద్రసంఘం కమిటీయందు ఎన్నుకొన్నారు.

యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థలో మార్పులు

ప్రధాన కార్యదర్శి పదవి రద్దు

బెల్‌గ్రేడ్, అక్టోబర్ 5— యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నిన్న మార్షల్ టిటోను పార్టీ అధినేతగా ఎన్నుకొన్నారు. అతడు 1937 నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా వుంటున్నారు.

ఇప్పుడు ప్రధాన కార్యదర్శి పదవిని రద్దుచేశారు. యుగోస్లావియా నాయకత్వంలో గత ద్వితీయస్థానం ఆలంకరించిన అలెగ్జాండర్ రాంకోవిక్‌ను పార్టీనుంచి బహిష్కరించే విషయమై కేంద్రసంఘంచర్చించగలదని అనుకొంటున్నారు.

యుగోస్లావియా మాజీ వైస్-ప్రెసిడెంట్ రాంకోవిక్ పార్టీలో మూడు కార్యక్రమాలాపాలను సాగించారని కేంద్రసంఘం ఆరోపించింది.

కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థ సంస్థాగతంగా బలపడుతూ వస్తోంది. 19 మందిలోను 18 మందిని కేంద్రసంఘం కమిటీయందు ఎన్నుకొన్నారు.

గోవధ నిషేధానికి ప్రభుత్వం చర్యలు

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— గోవధ నిషేధం సమస్యను సవివరంగా పరిశీలించవలసి వుంటుందని, నిరసన సాయిలో చర్చించాలని, ఓర్మితో అధ్యయనంచేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా పేర్కొన్నారు.

అఖిలపక్ష గోసంరక్షణ సంఘం ప్రతినిధివర్గం తనను నిన్న కలుసుకున్న సందర్భంలో శ్రీ నందా ఈ సమస్యను గురించి ప్రభుత్వ వైఖరి వివరించారు.

ఈ సమస్యపై ఆందోళనకు ఆస్కారం లేదని ఆయన స్పష్టపరచారు.

గో సంరక్షణ మొత్తం దేశానికి ఎంతో ప్రాధాన్యంగల విషయమని, ఈ సమస్యపై పార్టీపరంగా ఆందోళన అవసరమని ఆయన వివరించారు.

విశాల దృక్పథంతో గోసంరక్షణ కార్యక్రమాన్ని పరిశీలించాలని ఆయన వివరించారు.

అఖిలపక్ష గోసంరక్షణ సంఘం ప్రతినిధివర్గం శ్రీ నందాకు గోవధ నిషేధానికి వెంటనే చర్యలు తైకొనాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

గో సంరక్షణకు రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలు సమగ్రంగా వున్నాయని, వాటిని క్రమానుసారంగా అమలు జరపవలసి వుంటుందని శ్రీ నందా పేర్కొన్నారు.

అనేక రాష్ట్రాలు తమంతతాము గోవధను నిషేధించినవని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలలో కూడా గోవధ నిషేధానికి చర్యలు తైకొనేందుకు అవరోధంగా వున్న సమస్యలను తొలగించడానికి తాము కృషి చేయగలమని ఆయన హామీనిచ్చారు.

మొత్తం దేశంలో గోవధ నిషేధానికి చర్యలు తైకొనగలమని ఆయన అన్నారు.

గోసంరక్షణకు ప్రజల సహకారాన్ని కూడా సమీకరించాలని ఆ కర్తవ్యాన్ని గోసంరక్షణ సంఘం నిర్వహించాలని ఆయన కోరారు.

గోవధ నిషేధం సమస్యను పరిశీలించడానికి ఉపసంఘాన్ని నియమించడం విషయం పరిశీలించగలమని ఆయన అన్నారు.

గోవధ నిషేధం సమస్య రాష్ట్రాలకు సంబంధించినదని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం భువనేశ్వర్ నుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌తో రెండుగంటలపాటు రాష్ట్ర ఆహార సమస్యల గురించి చర్చించారు.

భువనేశ్వర్, అక్టోబర్ 5— ఒరిస్సా మంత్రి వర్గ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంలో నేడిక్కడ రెండవ రోజున రాష్ట్ర కాంగ్రెసు నాయకుల మధ్య చర్చలు కొనసాగాయి.

ముఖ్యమంత్రి శ్రీ పదాపత్రిపాఠి, ఆయనతో విభేదాలుగల మంత్రులకు మధ్య సామరస్యాన్ని సాధించడానికి రాయబారాలు కొనసాగుతున్నాయి. శ్రీ త్రిపాఠి ఉత్కళ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విజయకుమార్ పాణితో ఆయన గృహంలో నేటి ఉదయం ఒక గంటసేపు చర్చలు జరిపారు.

ప్రభుత్వ ఆర్థిక విధానాలపై జనసంఘం విమర్శ

ఎన్నికల ప్రణాళిక రెండవ భాగం విడుదల

కలకత్తా, అక్టోబర్ 5— జనసంఘం కార్యవర్గం ఎన్నికల ప్రణాళికలో రెండవ భాగాన్ని నిన్న ఇక్కడ విడుదల చేశారు.

ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలను విమర్శించారు. జనసంఘం దేశ ఆర్థిక విధానాలలో విప్లవాత్మక మార్పులను తీసుకరాగలదని ఆ ప్రణాళికలో వివరించడం జరిగినది.

దేశంను అతుపులో పెట్టడానికి కృషి చేయగలమని, అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధనకు సమర్థవంతమైన చర్యలు తైకొనగలమని జనసంఘం ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

తాము అధికారంలోకి వచ్చిన పక్షంలో ప్రణాళిక సంఘాన్ని రద్దుచేయగలమని, నిన్న సంఘాన్ని లేదా ఒకటి రెండు బృందాన్ని దానిస్థానే ఏర్పాటు చేయగలమని జనసంఘం పేర్కొన్నది.

ఆహార మండలాలను, లెవీలను, గుత్తాధిపత్యాన్ని రద్దుచేయగలమని పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— ఇంటర్నేషనల్ పార్టీ కాంగ్రెసు న్యూఢిల్లీలో డిసెంబర్ అయిదవ తేదీన ప్రారంభమౌతుంది.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ మహాసభకు 25 దేశాలనుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరు కాగలరని భావిస్తున్నారు. జిల్లా రాజ్య సమితి నూరుగురు పైన్నెండు వర్ధమాన దేశాల తరపున ఎరిక్ విలియమ్స్ కూడా ఈ మహాసభలో పాల్గొంటారు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ఒక కమర్షియల్ అర్గనైజేషన్ అవసరం పెట్టుకుని విజయవాడలో 2 000 వ. అ. బంగళా అద్దెకు కావలెను. పూర్తి వివరాలతో బాక్సు నెం : 1026 C/o "ఆంధ్రజ్యోతి" విజయవాడ-2 కు వ్రాయండి.

కనుబడుటలేదు

రేపల్లె తాలూకా, పల్లూరు, యార్లగడ్డ రామదాసు తుమాడు వాగేశ్వరరావు తాడికొండ క్రుయిబింగ్ స్కూలులో చదువుచు 8-9-66 న వెళ్ళిపోయినాడు. అచూకీ తెలియజేసినవారు తీసికొచ్చిన వారికి ఇవ్వ వత్కరించబడుతుంది.

యార్లగడ్డ రామదాసు వ్రాలు,

వివిధ ప్రాంతాలలో విద్యార్థులఆందోళనలు

దేశాభివృద్ధి కృషికి అవరోధమని గ్రాంట్సుకమిషన్ ఛైర్మన్ హెచ్చరిక

యూనివర్శిటీలలో సలహా సంఘాలు ఏర్పడాలని సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 —

విద్యార్థుల ఆందోళనలు మరికొంతకాలం కొనసాగడానికి అవకాశమిస్తే విద్యావిశృంఖలతకి, దేశాభ్యుదయానికి తీవ్ర అవరోధాలేర్పడే ప్రమాదమున్నదని యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి. ఎస్. కొఠారి వైస్ ఛాన్సలర్లకు వ్రాసిన ఒకలేఖలో పేర్కొన్నారు.

యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లకు అయన నాలుగు లేఖ వ్రాస్తూ విద్యార్థుల అల్లర్ల అందరకు ఆందోళనకరంగా తయారైనవన్నారు.

ప్రత్యేకంగా విద్యార్థుల వసతిమానికి, క్రమశిక్షణకు సంబంధించిన సమస్యలను పరిశీలించే నిమిత్తం ఈ యేడాది చివరి భాగంలో వైస్ ఛాన్సలర్ల సమావేశం జరగనవి కొఠారి ప్రతిపాదించారు.

ఈ లోగా యూనివర్సిటీలలో ఎడ్యుకేషన్ కమిషన్ సూచించిన ప్రకారం ఉపాధ్యాయులకోసం, విద్యార్థి ప్రతినిధులకోసం సలహా సమితులను నెలకొల్పాలని అయన పేర్కొన్నారు.

వైస్ ఛాన్సలర్లతో సంప్రతించి ఈ సమితి నివిచేయగలదని, విద్యార్థులను ఆందోళన పడుతున్న సమస్యలను పరిశీలించడం, తగు సలహాలు గైకొనడం దాని ప్రధాన కర్తవ్యమని అయన అన్నారు.

విద్యార్థులను ప్రత్యేక వ్యక్తులుగా భావించడం ముఖ్యమని. ఏదో పెద్ద వ్యవస్థలో వారిని అనామకులయిన పక్షులుగా భావించరాదని కొఠారి అన్నారు.

విద్యార్థులక్షేమమును వివరాలలోను, ఇతర సమస్యల విషయాలలోను తోడ్పడడానికి ట్యూటర్లను నియమించాలని అయన సూచించారు.

చతుర్థ ప్రణాళికలో అభివృద్ధికృషి ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తం యూనివర్సిటీలను సందర్శించబడుతున్న కమిటీలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పడానికి ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించగలవని అయన అన్నారు.

పరిస్థితి మెరుగుపరచడానికి వైస్ ఛాన్సలర్లు తగు సూచనలను అందచేయాలని కొఠారి కోరారు.

కాన్పూరులో విద్యా సంస్థల మూసివేత

విద్యార్థుల అల్లర్ల కారణంగా

కాన్పూరు, అక్టోబరు 5— విద్యార్థి ప్రదర్శనలపై నేడు పోలీసులు చేసిన కాల్పులలో 18 మందికి గాయాలు తగిలినట్టు అధికార రీత్యా ప్రకటించారు.

గాయపడిన వారిలో ఒక కాలేజి ప్రిన్సిపాల్ కూడా వున్నారు.

అయితే నేటి సంఘటనలలో మొత్తం 56 మంది విద్యార్థులు గాయపడ్డారని, వారిలో పోలీసు కాల్పులలో ఆరుగురు, రాళ్ళదాడిలో 50-మందిగాయపడ్డారని కాలేజి ప్రతినిధి ఒకరన్నారు.

విద్యార్థులు రాళ్ళు రువ్వగా అరుగురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏడుగురు కానిస్టేబిల్సు గాయపడ్డారు.

గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

నగరంలో నేడు జరిగిన సంఘటనలపై దర్యాప్తు జరగాలని జిల్లా మేజిస్ట్రేటు ఆదేశించాడు.

ఇక్కడి విద్యాసంస్థలన్నిటిని విరవధికంగా మూసివేశారు.

బెరెల్లీలో ఉద్రిక్తత

బెరెల్లీ, అక్టోబరు 4— ముందగుణ కొందరు నేడు బెరెల్లీ పట్టణంలో తిరిగి ప్రభుత్వ భవనాలకు నిప్పు పెట్టడానికి దాడులు జరిపారు.

ఇక్కడ పరిస్థితి తీవ్రంగా వున్నదని జిల్లా అధికారులు పేర్కొంటూ,విద్యార్థుల ప్రారంభించిన ఆందోళనను ముందగుణ చేజిక్కించుకొన్నారన్నారు.

బెరెల్లీనుంచి అన్ని బస్సు సర్వీసులు రద్దు చేయబడ్డాయి.

పట్టణంలోని కొన్నిచోట్ల వీధులలోని దీపాలను ధ్వంసంచేశారు. కొన్ని బస్సులకు కూడా నష్టం కలిగించారు.

యువకులు, మహిళలకు ఎన్నికలలో స్థానాలు

మూడింట ఒకవంతు కేటాయింపు జరగాలని తూర్పుగోదావరి సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, అక్టోబరు 5— తూర్పుగోదావరి జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్ష కమిటీ సమావేశం కన్వీనరు శ్రీ ఎస్. ఆర్. వి. వి. నరసింహరాజు అధ్యక్షతన గోకవరంలో మొన్న జరిగినది. వచ్చే సాధారణ ఎన్నికలలో మూడింట ఒకవంతు స్థానాలను యువకులకు, మహిళలకు కేటాయించవలెనని కేంద్ర, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘాలను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

గోకవరం యువజన కాంగ్రెసు అధ్యక్షుడు జరిగిన బహిరంగ సభకు కోనుకొండ సమితి ప్రెసిడెంటు శ్రీ కోరుపు సత్యయ్య అధ్యక్షత వహించారు. జిల్లా మహిళా కాంగ్రెసు విభాగం కన్వీనరు శ్రీమతి కంటిపూడి కమలాదేవి ఉపన్యసిస్తూ ప్రజాభ్యుదయ కార్యక్రమాలలో మహిళలుకూడా అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరారు.జిల్లా యువజన కాంగ్రెసు మాజీ కార్యదర్శి రాజా కన్నబాబు ప్రసంగిస్తూ రాజకీయాలలో ఆధ్యాత్మిక భావాలను సమ్మిళితం చేసి ధర్మమార్గంలో నాయకులు ప్రవర్తిస్తేనే ప్రజాభిమానం పెరిగి, వారి పథకాలు సహకారాలు నాయకులకు లభిస్తాయని అన్నారు

జిల్లా యువజన కేంద్రం కన్వీనరు శ్రీ ఎం. వి. ఎస్. పాపారావు పెద్దాపురం యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ బచ్చు రామమోహనరావు జిల్లా యువజన కాంగ్రెసు జాయింట్ కన్వీనరు శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి గోకవరం యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ వాసుదేవ సూర్యరావు శ్రీ కందుల నరసింహారావు ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు. కార్యక్రమం జయప్రదం అయేందుకు సంపూర్ణ సహకార మిచ్చిన గోకవరం పుర ప్రముఖులు శ్రీ వాసుదేవ వెంకట్రావు శ్రీ బదిరెడ్డి సూర్యప్రకాశరావు, శ్రీ దాసరి సత్యనారాయణ మూర్తి కృతజ్ఞతలు తెలియ చేశారు.

11, 12 తరగతులకు జూనియర్ కాలేజ్ బోర్డు

హైదరాబాదులో జరిగిన విద్యావేత్తల సమావేశంసూచన

హైదరాబాద్,అక్టోబర్ 4— 11,12 తరగతులను నిర్వహించడానికి ఒక జూనియర్ కాలేజీ బోర్డును కొత్తగా ఏర్పాటుచేయాలని నేడిక్కడ జరిగిన కావన సభ్యులు, విద్యావేత్తలు, తదితర అధికారుల ఇష్టాగోష్ఠి సమావేశం సూచించింది.

11,12 తరగతులకు సిలబస్, ఉపాధ్యాయుల నియామకం, తదితర విషయాలను ఈ బోర్డు నిర్ణయించగలదని తెలుస్తున్నది.

సెకండరీ విద్యాదశకు, యూనివర్సిటీ విద్యా దశకు మధ్య ఈ 11, 12 తరగతుల విద్యాదశ వున్నది. ఈ దశను ప్రీ యూనివర్సిటీ దశగా పేర్కొనవచ్చు.

సెకండరీ విద్యావిధానాన్ని నిర్వహించడానికి వీలుగా సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డుతో సమానంగా జూనియర్ కాలేజ్ బోర్డును తగిన అధికారాలు ఇవ్వాలని సమావేశంలో సూచించారు.

పదవ తరగతికి కామన్ ఎగ్జామినేషన్ నిర్వహించే బాధ్యత విద్యావేత్తల ఇష్టాగోష్ఠి సమావేశం విపారసు చేసింది.

ఒక జిల్లానుంచి వేరొక జిల్లాకు,స్థూలంగా వేరొక స్కూలుకు కూడా పదవ తరగతికి నిర్ణయించిన సిలబస్, బోధనా విధానాలపై చాలా తేడాలున్నందువల్ల పదవ తరగతికి కామన్ ఎగ్జామినేషన్ నిర్వహించాలని ప్రభుత్వం కూడా యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇంగ్లీషును మూడవ తరగతి నుంచి కాకుండా ప్రైమరీ విద్యాదశ తరువాత బోధించడం జరగాలన్న అభిప్రాయాన్ని పెక్కుమంది సభ్యులు వ్యక్తం చేశారు.

పెక్కు మంది విద్యావేత్తలు, కావన సభ్యులతో పాటుగా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు కూడా నేడు జరిగిన ఈ సమావేశానికి హాజరయ్యారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రమేశన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

న్యూయార్కు కాటన్

న్యూయార్కు, అక్టోబర్ 4 —

ఓపెనింగ్	21.40
క్లోజింగ్	21.40



బాలల చలనచిత్ర సంస్థ మొన్న ఢిల్లీలో కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి నందిని శతపథి (కుడి వైపునుంచి నాల్గవవారు) అధ్యక్షతన సమావేశమైనప్పటి చిత్రం

మహేంద్ర, థాపాలతో ఇందిర చర్చలు

ఇస్తాంబుల్, అక్టోబర్ 5—భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడకు వచ్చినపుడు అమెకు మనస్వాగతం లభించింది.

ఇక్కడకు చేరిన కొద్దిసేపటికి శ్రీమతి ఇందిరా గాంధి రాజు మహేంద్రను ఆయన భవనంలో కలుసుకున్నారు.

మహేంద్ర దంపతులలో అమె శేషిరు సేవించారు. వారితో అమె సుమారు గంటసేపు వున్నారు.

తర్వాత భారత ప్రధాని పకుపతినాథ్ ఆలయాన్ని దర్శించారు.

అంతకుముందు అమె నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదూర్ థాపాను కలుసుకున్నారు. వారు 35 నిముషాలసేపు చర్చలు జరిపారు.

ఉభయ దేశాలకు అసక్తిదాయకమైన అంశాలపై తాము చర్చించినట్టు శ్రీ థాపా పత్రికలవారితో అన్నారు.

ఈ సాయంత్రం శ్రీ థాపా రాయల్ అతిథి గృహంలో ఇందిరను కలుసుకున్నారు.

విజయవాడలో అఖిల భారత మధ్వ అధ్యాత్మిక సమావేశం

వచ్చే ఫిబ్రవరిలో జరగగలదని శ్రీ మాధవరావు అన్వారీ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 4—అఖిల భారత మధ్వ అధ్యాత్మిక సమావేశం 1967 ఫిబ్రవరిలో విజయవాడలో జరుగుతుందని అఖిల భారతమధ్వ మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవరావు అన్వారీ నేడు ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వివరించారు.

మధ్వతత్వానికి తగు ప్రచారం ఇవ్వడానికి ఈ సమావేశం తోడ్పడగలదని అన్నారు.

గతంలో జరిగిన మహాసభలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్, మైసూరు మహారాజా ప్రభృతులు అధ్యక్షత వహించారని అయన పేర్కొన్నారు.

ద్వైతతత్వానికి చెందిన మఠాధిపతులు ఈ సమావేశానికి హాజరుకాగలరన్నారు. రోజుకు నాలుగు సమావేశాలు జరగగలవని, ప్రముఖ పండితులు ఉపన్యాసాలివ్వగలరని అయన తెలియజేశారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులుగా హెచ్.టి. వాసుదేవరావు, ప్రధానకార్యదర్శిగా డాక్టర్ పి. రామకృష్ణారావు వ్యవహరిస్తారని అయన అన్నారు.

శ్రీ టి. వి. రాఘవులు

హైదరాబాద్, అక్టోబర్ 4—పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి. వి. రాఘవులు అరవ తేదీ ఉదయం పాలకొల్లులో గాంధి మిత్ర బృందం సభను ప్రారంభిస్తారు. సాయంత్రం విజయవాడ వెడతారు. అదేరోజు సాయంత్రం ఆరున్నర గంటలకు కొవ్వూరు వెడతారు. ఏడవ తేదీ ఉదయం మలకావల్లివద్ద ఆంధ్ర శరణాలయం ప్రారంభోత్సవం చేస్తారు. ఎనిమిదవ తేదీ మధ్యాహ్నానికి విజయవాడ చేరుకుంటారు. అదే రోజు సాయంత్రానికి ఇక్కడకు తిరిగి వస్తారు.

ఇద్దరు గుజరాతీయువకులు ప్రకాష్ ప్రేమ్‌జీ, డి. వి. భట్ వెలివుత్తుకడవు వద్ద వలకడివదిలో మునిగిపోయి మరణించినట్టు త్రివేండ్రం వార్త

నారాయణరావుకు: యువజన కాంగ్రెసు నాయకులను, గోకవరం యువజన కాంగ్రెసు జాయింట్ కన్వీనరు శ్రీ సత్యనారాయణమూర్తి కృతజ్ఞతలు తెలియ చేశారు.

కేంద్రం పెట్టుబడితో గృహనిర్మాణంపనులు

నిర్వహణకు కొత్త మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని ఢిల్లీ సభ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 4—

కేంద్ర ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం లభించే అన్ని నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడానికి పబ్లిక్‌వర్క్సు మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని నిర్మాణంలో పొదుపుపై రెండు రోజుల పాటు జరిగిన సభ సిపారసు చేసింది.

ఇంతవరకు ప్రభుత్వ సంస్థలు, వ్యయం ప్రతిపత్తిగల సంస్థలు వాటికి సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని వాటి వ్యయం ఏజెన్సీలతో నిర్వహిస్తున్నాయని, కావున గృహనిర్మాణం పనుల నిర్వహణకు నిర్మాణం పనుల మంత్రిత్వ శాఖ లేదా పబ్లిక్ వర్క్సు మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని సభ సూచించింది.

నిర్మాణం పనులను శీఘ్రగతిని సమర్థవంతంగాను,పొదుపుగాను నిర్వహించడానికి పెక్కు సిపారసులను సభ చేసింది.

సభ ప్రారంభమైన రోజున ఏడుగురు సభ్యులతో ఏర్పాటుచేయబడిన నిపుణుల కమిటీ నివేదిక ప్రాతిపదికపై ఈ సిపారసులను చేయడం జరిగింది.

సభచేసిన సిపారసులను ప్రధానికి సంపడం జరుగుతుందని,ప్రధాని వాటిని అంతిమ నిర్ణయానికి కాబినెట్‌కు సమర్పించగలరని గృహనిర్మాణ శాఖ ప్రతినిధి ఒకరుచెప్పారు.

బస్సుకిందపడి వ్యక్తిదుర్మరణం

మంగళగిరివద్ద సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, అక్టోబర్. 5—మంగళగిరి-విజయవాడమధ్య ట్రంకురోడ్డుపై నేషనల్ టుబాకో కంపెనీ బస్సుపాస మూడవ తేదీన ఆర్.టి.సి. బస్సుక్రింద సుమారు 30 వంతత్సరాల వయస్సుగల వ్యక్తొకడు మరణించాడు.

పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు.

గిండీలోని హిందూస్థాన్ టెలిప్రింటర్ల ఫ్యాక్టరీలో దాదాపు 700 మంది కార్మికులు కేంద్రప్రభుత్వ ప్రమాణంపై ఇంటి అద్దెలకనిమ్మను మంజూరు చేయాలని కోరుతూ అక్టోబర్ మూడవ తేదీన సమ్మె ప్రారంభించారు.

మహేంద్ర, థాపాలతో ఇందిర చర్చలు

ఇస్తాంబుల్, అక్టోబర్ 5—భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడకు వచ్చినపుడు అమెకు మనస్వాగతం లభించింది.

ఇక్కడకు చేరిన కొద్దిసేపటికి శ్రీమతి ఇందిరా గాంధి రాజు మహేంద్రను ఆయన భవనంలో కలుసుకున్నారు.

మహేంద్ర దంపతులలో అమె శేషిరు సేవించారు. వారితో అమె సుమారు గంటసేపు వున్నారు.

తర్వాత భారత ప్రధాని పకుపతినాథ్ ఆలయాన్ని దర్శించారు.

అంతకుముందు అమె నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదూర్ థాపాను కలుసుకున్నారు. వారు 35 నిముషాలసేపు చర్చలు జరిపారు.

ఉభయ దేశాలకు అసక్తిదాయకమైన అంశాలపై తాము చర్చించినట్టు శ్రీ థాపా పత్రికలవారితో అన్నారు.

ఈ సాయంత్రం శ్రీ థాపా రాయల్ అతిథి గృహంలో ఇందిరను కలుసుకున్నారు.

ఏశాఖలో రెండు గ్రంథాలయాల వార్షికోత్సవాలు

చిత్రకారునికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 5— ఇక్కడి రామ్మూర్తి పంతులు పేట శ్రీ మహాత్మా గాంధి గ్రంథాలయం 14 వ వార్షికోత్సవం మొన్న శ్రీ వి. ఎస్. ఎస్. సేనాయి అధ్యక్షతన జయప్రదంగా జరిగినది. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ టి. ఎస్. ఎస్. రాజు సభను ప్రారంభించారు. గ్రంథాలయం కార్యదర్శి శ్రీ సూరిశెట్టి కన్నారావు వార్షిక నివేదికను చదివారు. పెక్కుమంది ప్రముఖులు ప్రసంగించారు.

అల్లిపురం శ్రీరామ బాలభక్త గ్రంథాలయం ఏడవ వార్షికోత్సవం మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎస్. రాజు అధ్యక్షతన మొన్న జరిగినది కౌన్సిలర్ శ్రీ ఎం. ఎ. రెడ్డి సభను ప్రారంభించారు. కార్యదర్శి శ్రీ పాలరామరెడ్డి వార్షికనివేదికను చదివారు.

శ్రీ కలవగొట్టి కృష్ణారావు చిత్రించిన కీర్తిశేషులు లాల్‌బహదూర్ శాస్త్రి తైలవర్ణచిత్రాన్ని ఆవిష్కరించి. చిత్రకారుని సన్మానించారు. శ్రీ అప్పలాచార్య సన్మానపత్రం చదివారు. శ్రీ కుప్పిలి కన్నబాబు పద్యాలు చదివారు. శ్రీ రాజా లయన్సక్లబ్ ప్రైజ్‌మనూడా కృష్ణారావుకు బహూకరించారు. శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి, శ్రీ లాలి హనుమంతరావు ప్రసంగించారు.

కేంద్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఉపమంత్రిణి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ అక్టోబర్ మూడవ తేదీన పబ్లిక్ వర్క్స్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తరగతుల విద్యార్థుల ప్రత్యేక శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవంచేసినట్లు తుద్రాసువార్త.

జంటనగరాల వార్తలు

నగలకోసం 12 ఏండ్ల విద్యార్థిని ఘోరహత్య

గొంతు నులిమి చంపి శవాన్ని ఇంట్లో పాతిపెట్టిన ఒక ఉపాధ్యాయిని కిరాతకచర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5—ఒక ఉపాధ్యాయిని, ఆమె భర్త సహాయంతో గత వారం కవాడిగూడ ప్రాంతంలో పాఠశాలకని వెళ్ళి తిరిగి కనిపించకుండా మాయమైన 12 ఏండ్ల అమ్మాయిని,నగలు కాజేసేందుకని గొంతు నులిమి చంపి తమ ఇంట్లో నే పాతిపెట్టిన వంగతి నేడు వెల్లడైనది.

కవాడిగూడకు చెందిన ఆనందయ్య కుమార్తె రత్నాబాయి రోజు వలెనే సెప్టెంబర్ 28వ తేదీన పాఠశాలకు వెళ్ళినది. మధ్యాహ్నం ఇంటికి తిరిగివచ్చి పాయంత్రం పాఠశాలలో ఒకఉత్సవం వున్నదని, ఫొటోలు తీసుకుంటున్నారని చెప్పి నగలన్నీ ధరించి చక్కగా అలంకరించుకుని వెళ్ళినదని తెలుస్తున్నది.

రాత్రి నిద్ర ఇంటికి రాక అందోళన చెందిన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగర నేరపరిశోధక విభాగం పోలీసులు, ఇన్‌స్పెక్టర్ యద్దంరెడ్డి నాయకత్వంలో దర్యాప్తు ప్రారంభించారు.

రెండు సంవత్సరాల క్రితం అనందయ్య పొడుగురోవున్న ఒక ఉపాధ్యాయిని సంజీవమ్మ, పిల్లలు ఎవరో వచ్చి 28 మధ్యాహ్నం రత్నాబాయిని పాఠశాలలో కలుసుకున్నారని అమాకి దొరికింది. ఆ అమాకిపై విచారణ సాగించగా సంజీవమ్మ, ఆమె భర్త రామిరెడ్డి సహాయంతో నగలు కాజేయడానికి రత్నాబాయిని చంపినట్టు కనుగొన్నారు.

రామిరెడ్డిని, సంజీవమ్మను అరెస్టు చేసిన ఒక పోలీసు అధికారి విలేకరులతో మాట్లాడుతూ ఈ హత్యకు ఉపాధ్యాయిని, ఆమె భర్త ఎలా పన్నాగం పన్నినదీ వివరించాడు.

సంజీవమ్మ అరోజు మధ్యాహ్నమే రత్నాబాయిని పిలిపించి, నగలన్నీ పెట్టుకొనివస్తే సాయంత్రం ఫొటో దిగవచ్చునని, వంతులమ్మ ఇంటికి వెడుతున్నట్టు మాత్రం తల్లిదండ్రులకు చెప్పవద్దని కోరింది.

సంజీవమ్మ మాటలు విన్న రత్నాబాయి వంతులమ్మ చెప్పినట్టే నగలు ధరించి సాయంత్రం బొలారంలో వున్న ఉపాధ్యాయిని ఇంటికి వెళ్ళింది.

ఆ రాత్రి ఉపాధ్యాయిని తన భర్త సహాయంతో పాప గొంతు నులిమి నగలుకాజేసి, శవాన్ని ఆ యింటిలోని గొయ్యి తవ్వి పాతిపెట్టారు.

ఆ ఉపాధ్యాయిని దంపతులు నాలుగు రోజులపాటు నగరంలోనే మరొక చోటిలో వున్న బంధువుల ఇంట్లో గడిపి మరొక ఇల్లు అద్దెకు తీసుకున్న ఏడవ మూడవ తేదీ రాత్రి సామానుకోసం ఒక కారు తీసుకొని ఇంటికి రాగా పోలీసులు వారి చేతులకు బేడీలు కొట్టారు.

జంటనగరాలలోని బాలలకు నాటికల పోటీలు

ఆంధ్ర బాలానందసంఘంచే 22, 23 తేదీలలో

హైదరాబాద్,అక్టోబర్ 5—ఆంధ్ర బాలానంద సంఘం వారిచే ఈ ఏడు నిర్వహించబడనున్న పిల్లల నాటికల పోటీలు ఈ నెల 22 23వ తేదీలలో రవీంద్ర భారతిలో జరుగుతాయి.

జంటనగరాలలోని 15 బాలల సంఘాలు 19 నాటికలను పోటీలకు పంపాయి. పోటీలలో నెగ్గిన నాటికలకు, బాల నటీనటులకు నవంబరు 15వ తేదీన జరిగే హైదరాబాద్ బాలానందసంఘంరజతవార్షికోత్సవం సందర్భంలో బహుమతులు ఇవ్వబడతాయి.

ప్రత్యేక సినీ కళాకారులు పలువురు ఈ బహుమతులను ప్రదానం చేస్తారు. నాటికలలో బాగా పాల్గొనే బాల హాస్యనటీనటులకి "సూర్యకాంతం బహుమతి"ని శ్రీమతి సూర్యకాంతం ఇస్తారు. "రేలంగి బహుమతి" ఒక బాల హాస్యనటునికి లభిస్తుంది. "పద్మశ్రీ నాగయ్య" బహుమతిని సహజంగా పాత్ర పోషణ చేసిన బాల నటికి గాని నటునికిగాని ఇస్తారు.

నవంబరు 15 వ తేదీన జరిగే బాలానందసంఘం వార్షికోత్సవంనాడు ఆ బహుమతి ప్రదానంతో పాటు "హైదరాబాద్‌లో నడిచిన సంవత్సరాల బాలానందం" అనే వార్షిక కరపత్రి ఆవిష్కరణకూడా జరుగుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లో స్వయం నిర్ణయహక్కు సాధనకు ఉద్యమం

సంయుక్త సోషలిస్టు పార్టీ సమర్థన

మద్రాసు, అక్టోబర్ 5— షేక్ ముజీబుర్ రెహమాన్ నాయకత్వంలో తూర్పు పాకిస్తాన్‌లో స్వయం నిర్ణయ హక్కుకోసం జరుగుతున్న పోరాటాన్ని సంయుక్త సోషలిస్టుపార్టీ పూర్తిగా సమర్థించినది.

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయకమిటి మూడురోజులపాటు ఇక్కడ సమావేశమయి ఈమేరకు ఒక తీర్మానం ఆమోదించినది.

స్వయం నిర్ణయ హక్కుకోసం తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న ఆందోళన వందరుంలో అధికారాలు అవలంబిస్తున్న దారుణ నిర్బంధ విధానాన్ని విరవండారు. ఈ ఉద్యమంవల్ల ఇండియా ప్రభుత్వం తనకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించే ధోరణిని విరసించారు.

విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం సావధానతతో పరిశీలించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ విజ్ఞప్తి చేసినది.

భూటాన్‌కు చైనా దురాక్రమణ ప్రమాదం

—జనసంఘం అధ్యక్షుని హెచ్చరిక

కలకత్తా, అక్టోబర్ 5—

చుంబిలోయ ప్రాంతంలో భూటాన్ భూభాగంలోకి చైనా అక్రమంగా ప్రవేశించడం "చాలా ప్రమాదకరమని" జనసంఘం అధ్యక్షులు శ్రీ బల్‌రాజ్ మధోక్ విన్న హెచ్చరించారు.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి వెంటనే భద్రతా దళాలను చైనా-భూటాన్ సరిహద్దులో వుంచవలసినదిగా అయన ప్రభుత్వాన్ని కోరారు.

ఇండియా తూర్పు ప్రాంతంలో పాకిస్తాన్ ప్రోత్సాహంతో మిజో, నాగవిద్రోహుల విచ్ఛిన్నకర కార్యకలాపాల దృష్ట్యా తూర్పు సరిహద్దు (చైనా అతిక్రమణ) నేపా ప్రాంతంలో అక్టోబర్, నవంబర్‌లలో పెద్ద సందర్భం కారణభూతం కావచ్చు నని భయపడేహేతువుని అయన వ్యక్తపరచారు.

అక్టోబర్,నవంబర్ తరువాత హిమాలయాలలో కనుమలు మంచుతో కప్పబడి వుంటాయి.

పత్రికాగోష్ఠిలో అయన మాట్లాడుతూ, ఇటీవల ఇండో-పాక్ సైనిక దళాధికారుల మధ్య కుదిరిన ఒప్పందంపై ప్రధాని, రక్షణ మంత్రి గైకొన్న వైఖరి "మన ఉదాసీన భావానికి" నిదర్శనంగా పేర్కొన్నారు.

చైనా, పాకిస్తాన్‌లపై ఇండియా విధానం "ఆత్మహత్య సదృశమైనదిగా" అయన పేర్కొన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా మార్చాలని కోరారు.

"చైనా కొన్ని ప్రాంతాలను అక్రమించిన తరువాత సైనికులను పంపి ప్రయోజనం ఏమిటి?" అని అయన ప్రశ్నించారు.

తూర్పు ప్రాంతాలలో పరిణామాల దృష్ట్యా వెంటనే దర్యాప్తు గైకొనాలని అయనకోరారు.

సింగపూర్, మలేసియాలలో డాక్టర్ జాకిర్ హుస్సేన్ పర్యటన

సింగపూర్, అక్టోబర్ 5— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఈ మాసంలో సింగపూరు, మలేసియాలు పర్యటించగలరని విన్న ఇక్కడ ప్రకటించారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ అక్టోబర్ 14 నుంచి 16వ తేదీవరకు సింగపూర్‌లో వుండి ఆ తర్వాత కౌలాలంపూర్ వెడతారు.

అయన ఇక్కడ వుండగా ప్రధానిని, ప్రెసిడెంటును, ఇతర నాయకులను కలుసుకుంటారు.

ఎనిమిదవతేదీన బ్యాంకాక్ రాక

బ్యాంకాక్, అక్టోబర్ 5— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ థాయిలాండ్‌లో నాలుగు రోజులపాటు పర్యటించే నిమిత్తం ఎనిమిదవ తేదీన ఇక్కడకు వస్తారు.

అయన థాయిలాండ్ నాయకులతో ప్రత్యేకంగా పీ సమస్యపైన చర్చలు జరపరు.

కార్లధరలు పెరగగల సూచన

మంత్రి సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5.— కార్ల ధరలు ఇంకా పెరగగల సూచనలున్నట్టు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య విన్న ఇక్కడ జరిగిన ఆటోమొబైల్ పరిశ్రమల ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

ధరల పెరుగుదలను నిరోధించడానికి కట్టుదిట్టమైన చర్యలు గైకొనవలసిందిగా కార్ల ఉత్పత్తి దాడులను శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

నిరోధక చర్యల ద్వారాను, కట్టుదిట్టమైన క్రమశిక్షణతోను ఉత్పత్తిదారులు వ్యవహరించిన పక్షంలో కార్లలో నాణ్యతను అభివృద్ధి చేయవచ్చునని, అప్పుడు నాణ్యతకనిన ప్రమాణాలు వుండేటట్టుగా ప్రభుత్వం తగిన చర్యలు గైకొన వలసిన అవసరం లేదని అన్నారు.

పరిశ్రమలో ఉత్పత్తి చేయబడే వాటి నుంచి డ్రాయింగ్ రాండమే శాంపిల్స్‌ద్వారా వాహనాలను పరీక్ష చేసే అవకాశాలను పరిశీలించడానికి రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన వాహనాల అభివృద్ధి విభాగాన్ని అభివృద్ధించడం జరిగినట్టు శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఫుడ్ కార్పొరేషన్ చట్టానికి సవరణ

ముసాయిదాకు ఆహారశాఖ ఉద్యోగుల వ్యతిరేకత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5 — ఫుడ్ కార్పొరేషన్ చట్టానికి చేయ సంకల్పించిన సవరణ ముసాయిదాను త్రోసి పుచ్చడానికి దక్షిణ ప్రాంతంలోని ఆహారశాఖ ఉద్యోగులు నిర్ణయించారు.

ఉద్యోగులకు ప్రస్తుతం వున్నహక్కులను కూడా ఈ సవరణ తొలగించనున్న కారణంగా సవరణ ముసాయిదాను ప్రస్తుత రూపంలో అంగీకారయోగ్యం కాదని ఆహారశాఖ ఉద్యోగులసంఘం కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ కె. బి. ఎస్. శర్మ నేడిక్కడ ప్రకటించారు.

కేంద్ర ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. గోవిందమేనన్ గత ఏప్రిల్ నెలలో లోక్‌సభలో ఇచ్చిన హామీలకు ఈ సవరణ విన్నం వాటిల్లజేయగలదని శ్రీ శర్మ పేర్కొన్నారు.

బదిలీ చేయబడిన ఉద్యోగులను కార్పొరేషన్‌కు వినియోగించబడిన వారిగా పరిగణించాలని. కార్పొరేషన్ క్రింద వారు పని చేసే కాలంలో వారి లోగడ హక్కులకు ఫిట్టిన్నం వాటిల్లకుండా అనుమతించాలని ఆహారశాఖ ఉద్యోగుల సంఘం అభిప్రాయపడినట్టు శ్రీ శర్మ తెలియజేశారు.

సవరణ ముసాయిదా క్రింద 29 వేల మంది ఉద్యోగులను ఫుడ్‌కార్పొరేషన్‌కు బదిలీచేయాలని ప్రభుత్వం సంకల్పించినదని దాని ప్రకారం ఉద్యోగుల హక్కులను కార్పొరేషన్ నిబంధనలక్రింద పరిరక్షణకల్పించడానికి ప్రభుత్వం సంకల

గుంటూరు జిల్లా మెట్టప్రాంతాలకు ఎరువుల సరఫరా

—జాప్యంపట్ల రైతాంగం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, అక్టోబర్ 5—

గుంటూరు జిల్లా మెట్టప్రాంతాలకు రసాయనిక ఎరువుల సరఫరాలో విపరీతమైన జాప్యం జరుగుతున్నదని రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలోని నరసరావుపేట, నిమ్మకొండ వల్లూరు, పత్తెపల్లి తాలూకాలలో అత్యధిక భాగం మెట్టప్రాంతం. పునాస పైరులైన జొన్న, పత్తి, కొర్ర మొదలైనవాటివి. చెరువుల కింద మాత్రం మాగాణిపైరును వేస్తారు. గత సంవత్సరం వర్షాభావంచేత పైరులు పండలేదు. వేసిన పండలేదు. ఈ సంవత్సరమే వర్షాలు కురిసి పైరులు వేయడం జరిగినది.

ఇప్పటివరకు మెట్టపైరులకు ఇన్సేక్టిసైడ్ సరఫరా చెరువుల సరఫరా జరగలేదు. పైర పండలైన పొగాకు, మిర్చి, పసుపు, కొన్నవేసే తరుణం సమీపించినది. పునాస పైరులైన జొన్న, పత్తి కోతలు సమీపిస్తున్నాయి. అయినా ఇంతవరకు చెరువుల సరఫరా లేదు.

మాగాణి పైరులకు మాత్రం ఎకరానికి 18 కిలోగ్రాములు సరఫరా చేశారు. అదైన గత సంవత్సరం సాగులెక్కల నాధారం చేసుకొని చేశారు. గత సంవత్సరం వర్షాభావం కారణంగా మాగాణి పైరులు వేయలేదు. ఈ సంవత్సరం చెరువుకింద మాగాణి, మెట్టభూములలో మెట్టవరి పండిగా చేశారు. కేటాయించిన ఎరువులు ఎంత మాత్రం చాలవు.

పశ్చిమాలలో ఎరువుల సరఫరా లేని కారణంగా బ్లాక్ మార్కెట్టులో ఎరువుల ధరలు రెండు రెట్లు, నిర్ణీతధరకాల ఎరువుల ధరలు మూడు రెట్లు కూడా పెరిగాయి.

గత సంవత్సరం వర్షపాతం పడకపోయి ఆహార ధాన్యాలు, పశుగ్రాసం కూడా కొనలేని స్థితిలో వున్న రైతులు అడ్డికంగా చితికిపోయిన కారణంగా హెచ్చు ధరలకు ఎరువులు కొనలేక విస్మయ, దిగ్భ్రమలు లోనయ్యారు. అధికోత్పత్తిని గురించి నిత్యం జరిగే ప్రచారం వింటున్న రైతులు రైతాంగం అవసరాలపట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని చూచి విస్మయ చెందుతున్నారు.

ప్రస్తుతం బ్లాక్ మార్కెట్టులో యూరియా బస్తా రు. 75, సింగిల్ సూపర్ రు. 120 లు అమ్ముతున్నారు. కొనగలిగినవారికి కావలసినంత దొరుకుతున్నది. కొని, ఎరువులలో వున్న కర్బన్ లిని అమ్ముతున్నారు.

సహకారసంఘం ద్వారా సరఫరా చేస్తున్న ఎరువుల పరిమాణం నిర్ణీత ధరలకు రైతులకు లభ్యం కావడంలేదు. సేల్ లిస్ట్, ఇతర వివరాలు అయా శాఖల అధికారులు తమవద్ద వమూలచేశారని కారణంగా సహకారసంఘాలవారు బస్తాకు అయిదు మొదలు పది రూపాయలవరకు రైతులవద్ద అదనంగా వసూలుచేస్తున్నారని తెలుస్తున్నది.

ప్రభుత్వంవారు ఎరువుల సరఫరా విషయంలో జాప్యం విడనాడి తరుణంలో కోటాను విడుదల చేయవలెనని. మెట్ట మాగాణి, పైర పైరుల కివ్వవలసిన ఎరువుల కోటా వెంటనే విడుదల చేయించవలెనని, దాటిని నిర్ణీత ధరలకే అందించే ఏర్పాట్లు చేయవలెనని. ఈ విధంగా అధికోత్పత్తిని సాధించడానికై రైతాంగానికే కృషికి ప్రభుత్వం తోడ్పడవలెనని రైతులు కోరుతున్నారు.

గాంధీజయంతి

కాళహస్తిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, అక్టోబరు 5 — పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన కొత్తపేట శ్రీ ఆర్య వైశ్య భవన మందిరంలో మొన్న గాంధీ జయంత్యుత్సవం జరిగినది. కొత్తపేట అప్పర్ ప్రమరమరి స్కూల్ విద్యార్థులు శ్రీ పి. కృష్ణయ్యశెట్టి, శ్రీ కె.వి.మునిరత్నం శెట్టి స్మృతియజ్ఞంలో పాల్గొన్నారు. శ్రీయుతులు కోట్రా వెంకటహాత్మి, మహమ్మద్ మామూం సాహెబ్, దేవరత్నం భగవద్గీత, బుదాన్, బైబిలులోని కొన్ని వచ్చాలు చదివి అర్థం చెప్పారు.

పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎం ఎస్. రావు గాంధీజీ ఉత్తమ ఆశయాలు తెలిపారు. తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. ఈశ్వరయ్యశెట్టి వందన సమర్పణంతో సభ ముగిసినది.

గాంధీజీ జయంత్యుత్సవంనాడు జాతీయ పతాకోత్సవం ఇక్కడి ప్రభుత్వ అస్పత్రి, వైద్య కాలేజి విద్యార్థివర్గం, విద్యార్థుల సంయుక్తంగ శ్రీ శుక్రబ్రహ్మేశ్వర మందిరంలో జరిపారు. స్వామి విద్యాప్రకాశానందగిరి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ పి. వెంకట్రామయ్య, సోషల్ సర్వీసు లీగు ఉపాధ్యక్షులు శ్రీ పి. పి. సాయిరంగ, వ్యవసాయ శాఖ డిమాన్స్ట్రేటరు శ్రీ బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. ఆశ్రమం అతిథ్యం పుచ్చుకున్న తర్వాత విద్యార్థుల నాయకులు శ్రీ నారదరెడ్డి వందన సమర్పణం చేశారు.

పెద్దాపురం

స్థానిక విజయా ట్యుటోరియల్ కాలేజి ఆధ్వర్యాన మహాత్మాగాంధీకి 98 వ జయంత్యుత్సవం వైభవోపేతంగా జరిగినది. ఈ సందర్భంగా నాటి ఉదయం కాలేజి ఆవరణంలో జరిగిన సభకు పెద్దాపురం బాలికల హైస్కూల్ సైన్సు మాస్టరు శ్రీ గుత్తి వీరభద్రరావు అధ్యక్షత వహించారు. విజయా ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జోశ్యుల రాధాకృష్ణ, పట్టణ కమిటి కార్యదర్శి శ్రీ దొంతిరెడ్డి నిత్యనారాయణమూర్తి, శ్రీ అల్లంరాజు లక్ష్మీపతి ప్రసంగించారు.

చోడవరం

ఇక్కడ ప్రేమ సమాజంవారు, సోషల్ వెల్ఫేరు హాస్టల్ విద్యార్థులు కలసి వరి వంకీర్తనంచేసి మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి స్మృతిలో భగవద్గీత పారాయణ, ప్రార్థనలు చేశారు. తహశీల్దారు ఇచ్చిన పాలు, బిస్కెట్లు పిల్లలకు పంచారు. సాయంత్రం సమాజంవద్ద జరిగిన బహిరంగ సభకు శ్రీ యర్రా శాస్త్రి అధ్యక్షత వహించారు. ప్రేమ సమాజం గౌరవ కార్యదర్శి డాక్టరు రామేశ్వరావు వెంకయ్య నివ్వనించారు.

రామచంద్రపురం

శ్రీ గాంధీ జయంతి, శ్రీ లాల్‌బహదూర్ జయంతుల సందర్భంలో శ్రీ సి. ఎస్. శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో పడమరు ఉపన్యసించారు. శ్రీ ఎం. హనుమంతయ్య వందన సమర్పణంతో సభ ముగిసినది.

గుంటూరు

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం తరపున మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మొన్న ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలోని రోగులకు వివిధ రకాలైన పత్రికలు, పుస్తకాలు ఉచితంగా పంచారు. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ గుడివాడ పుల్లారావు, హరి ఆదిశేషులు, త్రిపురనేని లక్ష్మయ్య గుప్త, పద్మాభేశ్వరరావు, గుడివాడ వెంకట గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు. స్థానిక జైహిందు క్లబ్బు, పట్టణ ప్యాన్సీ డీలర్ల అసోసియేషన్, జిల్లా గ్రంథాలయ సంఘంవారు ఈ పత్రికలు, పుస్తకాలను ఇచ్చి సహకరించారు.

పేరాల

మొన్న గాంధీజీ జయంతి సందర్భంగా పేరాలహైస్కూల్ అసోసియేషన్ వారి సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం శ్రీ శోటి వెంకయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. శ్రీ షేక్ ఇస్మాయిల్ సాహెబ్ అధ్యక్షతన సభ జరిగినది. గౌరవాధ్యక్షులు శ్రీ కన్నంరెడ్డి లక్ష్మయ్య, శ్రీ పి.వి. చెంచయ్య గాంధీజీ గురించి మాట్లాడారు. పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌వారు సభకు ప్రముఖుల ఎన్నిక జరిగినది. శ్రీ కె. లింగస్వామి వందన సమర్పణం చేశారు.

హైదరాబాద్, అక్టోబరు 5 — ఇక్కడి త్రివేణి సంగమస్వామి వసతిగృహంనందలి సర్వసభ్యసమావేశం తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు జాంబాగ్ అమరజీవి భవనంలో జరుగుతుందని కన్వీనరు శ్రీ మోటూరి అప్పలనరస్యయ్య హాదరి తెలియచేశారు.

పాలకొల్లులో జర్మన్ పతాకం

శ్రీ లాల్‌బహదూర్ పేర ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, అక్టోబర్ 5 — మొన్న ఇక్కడి దేవుని హాల్‌లో ఇండో - తూర్పు జర్మన్ ఫ్రండ్‌షిప్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కె. వి. ఎస్. ఎస్. శంకర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్ జర్మన్ స్కూలును శ్రీ సూర్యా టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఇ. సూర్యనారాయణమూర్తి ప్రారంభోత్సవం జరిపారు.

పాఠశాల వ్యవస్థాపకులు ఆచార్య ఎస్ కె. వదక్షులు స్వాగతం పలుకుతూ తనను అదరించి శాంతి - సంస్కృతి సంబంధమైన దివ్యసందేశమిచ్చిన మాజీ ప్రధాని శ్రీ శాస్త్రిజీ కృషి చిరస్థాయి అయేటట్లు మన సంస్కృతిని గుర్తించి గౌరవించిన జర్మన్‌ల భాషను బోధించగల శ్రీ వి. జగన్మోహన్‌గుప్త సహకారంతో ఈ నాడు ఈ పాఠశాలను ప్రారంభిస్తున్నామని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. కృష్ణమాచార్య, జర్మన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. జగన్మోహన్ గుప్త, పోస్టుమాస్టరు శ్రీ గంగాధరశర్మ ప్రభృతులు పాఠశాల అభివృద్ధికి మనవలు చేశారు. ఇండో-తూర్పు జర్మన్ ఫ్రెండ్‌షిప్ కల్చరల్ అసోసియేషన్ అసోసియేటింగ్ సెక్రటరీ శ్రీ టి. పరమేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

సాంస్కృతికం ప్రెసిడెంటు: శ్రీ కె. వి. ఎస్. ఎస్. శంకరప్రసాద్, వైస్-ప్రెసిడెంట్: శ్రీ కె. కృష్ణమాచార్య, సెక్రటరీ: శ్రీ ఎ. అనినాయణమూర్తి.

మైత్రీసంఘం

జర్మన్ పౌర్ తన్ ఏసియన్ సొసైటీ ఆఫ్ జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ గుర్తింపు ప్రోత్సాహంతో ఇక్కడ నిర్వహిస్తున్న ఇండో-తూర్పు జర్మన్ ఫ్రెండ్‌షిప్ కల్చరల్ అసోసియేషన్‌కు అసోసియేషన్ ప్రెసిడెంట్‌గ ఆంధ్ర యూనివర్సిటీ సీనేటర్ డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ శాస్త్రిని బారక్‌కృష్ణన్ సమీప తరపున ఇండియా ప్రతినిధి గుంటూరు ఉపాధ్యక్షులుగా జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌ను ఇటీవలనే సందర్శించి వచ్చారు.

ఇండో-జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ మైత్రీసంఘ స్థాపన

గాంధీ, శాస్త్రి జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎస్. కె. ఇక్కడి మొన్న మదరాసులోని జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ కాన్సులేట్ కార్యాలయం గుర్తింపుతో ఇండో-జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ఫ్రెండ్‌షిప్ కల్చరల్ అసోసియేషన్‌ను స్థాపించారు. కార్యవర్గం: ప్రెసిడెంట్: శ్రీ సిహెచ్. వేంకటేశ్వరరావు, వైస్-ప్రెసిడెంటు: శ్రీ కడియం రామారావు, సెక్రటరీ: శ్రీ ఎం. సీతారామయ్య, సభ్యులు: శ్రీయుతులు శ్రీ పి. ఎస్. ఆర్. కృష్ణారావు, వి. నాగేశ్వరరావు, కాట వెంకటరత్నం, కె. వెంకట్రావు.

గ్రంథాలయం

ఇక్కడ ఇంతవరకు గల ఇండో-జర్మన్ మైత్రీ లైబ్రరీని ఈ నెల 24వ తేదీన జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రజల కాంతికి అసాధారణమైన కృషిని కొనసాగిస్తున్న కీర్తిశేషుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, జర్మన్ సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డ్ సంస్మృతి దినాన్నిగా ప్రజల రాజ్యాల సహకారంతో జర్మన్ రాజ్యాల వరకి గుర్తింపుతో, ప్రజల ప్రముఖుల ఆశీస్సులతో ఇంటర్‌నేషనల్ లైబ్రరీగా విస్తృతపరచడానికి కృషి జరుగుతున్నది. జర్మన్ రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉల్బాల్, బోస్‌పాల్ ఆశీస్సులతో ఆ కార్యక్రమం. కె. శ్రీ బంగారు విశ్వనాథం అధ్యక్షులుగ ఒక సాహిత్య సంఘాన్ని ఏర్పాటు చేశారు.

పొట్లాం (ఆంధ్ర సంగీత విద్వాంసుల గాన కచ్చేరి

పొట్లాం, అక్టోబరు 5— ఇక్కడి రవీంద్ర భవనంలో ఆంధ్ర, కేరళ, సౌత్ ఇండియన్ సోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రికి చెందిన ఎం. ఎస్ బాలమురళి హృదయశర్మ గాత్రకచేరి ఇటీవల జరిగినది. శ్రీ కంభంపాటి శ్రీనివాసరావు వయోలిన్, శ్రీ వందిరాజ మల్లికార్జునరావు (కాకినాడ) మృదంగం, శ్రీ ఎ. అంజయ్య తబలా వాయించారు. పొట్లాం హైకోర్టు ఆంధ్రా న్యాయమూర్తి శ్రీ పరసింహం విద్వాంసులు, విద్యుత్పత్రికలను కొనియాడారు. అనేకమంది అధికారులు, దాక్షిణాత్యులు, బీహారు ప్రజలు పాల్గొని ఆనందించారు.

ఆంధ్ర అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. రామమూర్తి వందన సమర్పణంతో కచేరి ముగిసింది.

పొట్లాం అజీజియన్ ప్రదా శ్రీయుత ఇందిరాగాంధీ గమనిక శ్రీ ఎం ఎస్ బాలసుబ్రహ్మణ్యశర్మ గాత్రకచేరి జరిపారు.

బీహారు ముఖ్యమంత్రి, తదితర మంత్రులు శర్మ ప్రతిభను కొనియాడారు. బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ శ్రీ బాలమురళీకృష్ణశర్మకు బంగారు పతకమిచ్చి గౌరవించారు. శ్రీమతి ఇందిరా గాంధి కళాకారులను అభినందించారు.

"విజయవాడ సిటీ బస్సులను పెంచాలి"

విద్యార్థి ఐక్యకార్యాచరణసంఘం ఆధ్వర్యాన విద్యార్థుల సమ్మె

విజయవాడ, అక్టోబర్ 5— విజయవాడలో నూతనంగా ఇచ్చిన బస్ రూట్లను కోర్టులో సే ఆర్డర్ తెచ్చినందుకు నిరసనగా నేడు ఎస్. ఆర్. ఆర్. వి. వి. ఆర్. కాలేజి విద్యార్థులు 1400 మంది సమ్మె చేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలను చేబట్టిన కొందరి పెట్టుబడిదారుల చర్యలను నిరసిస్తూ వెంటనే అన్ని రూట్లలోను సర్వీసులను ప్రారంభించాలని నినాదాలిచ్చారు విద్యార్థులు పురవీధులగుండా ఊరేగారు.

పెరేడ్‌గ్రౌండ్స్‌లో శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, జంపన పెద్దిరాజు, సత్యనారాయణ, మల్లిఖార్జునరావు ప్రభృతులు ప్రసంగిస్తూ, విజయవాడ సిటీ బస్సులలో జనాన్ని కూరుతున్నారని, ప్రయాణీకులపట్ల అమానుషంగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వం వెంటనే దృష్టిపెట్టాలని కోరారు.

కొంతకాలంలో సమస్యా పరిష్కారం కాకపోతే విద్యార్థులు ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమస్యా పరిష్కారానికి ఒక కార్యాచరణ సంఘం ఏర్పడుతుందని కూడా అన్నారు.

ఆర్ష సంస్కృతి పరిరక్షణకు కృషి

తిరుపతి సదస్సులో ప్రముఖుల సూచనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, అక్టోబరు 5—మొన్న ఇక్కడి తిరుమల నవంత మండపంలో కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్యులు ఆర్ష సంస్కృతి ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ వేదపరిరక్షణకై తిరుపతి దేవస్థానంవారి కృషిని ప్రశంసించారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి సర్వదిశా అష్టాదశ వేదవిద్యలను ధర్మప్రచారంగా గౌరవించడం ద్వారా ఆర్షసంస్కృతి పరిరక్షింపవలెనని, వేద,వేదాంగాలైన పురాణ, సంగీత, సాంకేతికతను గౌరవించడమే సరయిన సంస్కృతి అని అభిప్రాయపడ్డారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ రంగరామానుజ పెరియజీయంగారు స్వామిని అభినందించి, ధర్మమనుగుంటి, అధర్మం వృద్ధి అవుతున్నదశలో ధర్మసంస్థాపనకై భగవంతుడు శ్రీ వేంకటేశ్వరస్వామి రూపంలో అవతరించి మెత్తరన్నారు.

తిరుమల - తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ గాదిరాజు సన్నాహరాజు శ్రీ స్వామికి సంస్కృతంలోను, తెలుగులోను స్వాగత పత్రం సమర్పించారు.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె. ఉమాపతి వార్షిక నివేదికలో ఈ సదస్సు 1964 ఆగస్టు 12వ తేదీన కర్నూలు ఆంధ్ర మఠాలో గారిచే ప్రారంభించబడినదని, ఇంగ్లీషు 47 వేల ఖర్చు చేశామని, ఇకముందు నెలకు ఎనిమిదివేల ఖర్చుకాగలదని తెలియపరచారు. శ్రీ గాదిరాజు సన్నాహరాజుగారి అధ్యక్షతన ఈ సదస్సు నాటికి అత్యంత ఉన్నతస్థాయి సందేశం ఇస్తుంటుకు తమ కెంతో సంతోషం కలిగినదని అయన పేర్కొన్నారు.

సదస్సు ప్రారంభోపన్యాసం చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి శ్రీ పి. సి. రెడ్డి ఆర్ష సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం తోడ్పడవలెనని పిలుపునిచ్చారు. ఆర్ష సంస్కృతి ప్రచారానికి ఆధ్యాత్మిక సంస్థలు కృషి చేయవలెనని,

క్రీడాభిరామం

డి.సి.ఎం. ఫుట్‌బాల్ పోటీలలో హైదరాబాద్ టెలిఫోన్సు జట్టు ఓటమి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— డి. సి. ఎం. ఫుట్‌బాల్ ప్రి-క్వార్టర్ ఫైనల్స్‌లో నిన్న హైదరాబాద్ టెలిఫోన్సు జట్టును మీరట్‌కు చెందిన విక్టు రెజిమెంటల్ సెంటర్ జట్టు 1.0 గోలుతో ఓడించింది.

క్వార్టర్ ఫైనల్స్ కలకత్తా లీగ్ జట్టును విక్టు రెజిమెంటల్ సెంటర్‌కు జరుగుతుంది.

శక్తు రెజిమెంటల్ సెంటర్‌కు, హైదరాబాద్ టెలిఫోన్సు జట్టుకు మధ్య జరిగిన పోటీ ఆసక్తిదాయకంగా వుంది.

మరొక పోటీలో తూర్పు బెంగాల్ జట్టు న్యూఢిల్లీ హీరోస్ జట్టును ఓడించింది.

ప్రీ ఆసియన్ బ్యాస్కెట్‌బాల్: మద్రాసు విజయం

మద్రాసు, అక్టోబర్ 5—ప్రీ-ఆసియన్ బ్యాస్కెట్ బాల్‌లీగ్ పోటీలలో నిన్న మొట్టమొదటిసారిగా సింహళం ప్రెసిడెంట్ జట్టును కొమ్మది పాయింట్ల తేడాతో మద్రాసు ఓడించింది.

[illegible] పెద్దలు వగం వూర్తి అయ్యేసరికి మద్రాసు జట్టు 37 పాయింట్లు. సింహళం జట్టు 28 పాయింట్లు సాధించాయి.

మరొక పోటీలో రైల్వే జట్టు ఆంధ్ర ప్రదేశ్ జట్టు ఓడి [illegible] ది. స్కోర్ 38-35

డేవిస్ కప్ పైనల్స్ పోటీలు

ఆస్ట్రేలియాలో జరుగుచున్నవి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— అంతర్ మండల డేవిస్ కప్ ఫైనల్స్ పోటీ క్రిస్మస్ వేళ [illegible] జరిగనున్నవని ఆస్ట్రేలియన్ లెన్నిస్ అధికారులద్వారా తెలియవచ్చింది.

తొలుత ఫైనల్స్‌లో గెలిచిన వారిని ఆస్ట్రేలియాలో మధ్యధరిసెంబర్ 26, 27, 28 తేదీలలో మెల్బోర్న్‌లో జరుగుతుంది.

ఇండియా, నెదర్లాండ్స్ జట్టుల మధ్య డేవిస్ కప్ అంతర్ మండలం సెమీఫైనల్స్ పోటీలు వచ్చే నెలలో ఢిల్లీలో జరగగలవని తెలుస్తున్నది.

ఈ పోటీ ఇండియా గెలిచిన పక్షంలో క్రిస్మస్. అమెరికాల మధ్య జరిగే పోటీలో గెలిచే జట్టుతో ఫైనల్స్ ఆడుతుంది.

దులీప్ సింఘ్‌జీ క్రికెట్ పోటీలకు తూర్పుమండలం జట్టు

కలకత్తా, అక్టోబర్ 5—ఢిల్లీలో 21, 22, 23 తేదీలలో జరగనున్న దులీప్‌సింఘ్‌జీ క్రికెట్ పోటీలలో తూర్పుమండలం జట్టుకు ఈ క్రింది 20 మందిలో ఎన్నిక చేయనున్నట్లు తూర్పుమండలం సెలక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ ఎం. దస్తూరే ప్రకటించారు.

తుది ఎన్నిక అక్టోబర్ 12 వ తేదీన జరుగుతుంది.

క్రీడాకారుల పేర్లు: బెంగాల్: ఏ. రాయ్, ఎ. రాయ్, దేవ్‌ముఖర్జీ, ఎస్. గుహ, ఆర్. తోతోరియ, ఎస్. ఎస్. మిశ్రా, చుబిగో స్వామి, టి. కె. బెనర్జీ, ఆర్. ముఖర్జీ, టి. రాయ్, ఎస్. ఘోష్.

బిహార్: ఆర్. పన్వార్, దల్జిత్‌సింగ్, రమేశ్ పక్వాసా, ఆనందులక్లా, పి. చౌహాన్.

అస్సాం: ఎం.పి. బారువా, ఎ. హుస్సేన్, ఎ. మదన్, ఎ. భట్టా చార్జీ.

ఒరిస్సా నుంచి ఇంకా ముగ్గురిని ఎన్నిక చేయవలసివుంది. వారి పేర్లను తర్వాత ప్రకటిస్తారు.

అంతర్విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలు

త్రివేంద్రం, అక్టోబర్ 5— దక్షిణ మండలం అంతర్విశ్వ విద్యాలయం బ్యాడ్మింటన్ పురుషుల పైనల్స్‌కు ఉస్మానియా, నాగపూర్ జట్టులు అర్హత సంపాదించుకొన్నాయి.

మహిళల పైనల్స్‌కు నాగపూర్, కేరళ జట్టులు వచ్చాయి.

పురుషుల సెమి-పైనల్స్ పోటీలో నిన్న కేరళను ఉస్మానియా జట్టు 3-1 తేడాతో ఓడించింది. నాగపూర్ జట్టు కర్నాటక యూనివర్సిటీ జట్టును 3-1 తేడాతో ఓడించింది.

నాగపూర్ యూనివర్సిటీ మహిళల జట్టు కర్నాటక జట్టును 2-0 తేడాతోను, ఆంధ్ర యూనివర్సిటీ జట్టును కేరళ 2-0 తేడాతోను ఓడించాయి.

కృష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

'కృష్ణశ్రీ'గా శ్రీ కె. అప్పారావు ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, అక్టోబర్ 5— ప్రథమ కృష్ణా జిల్లా వెయిట్ లిఫ్టింగ్, శరీర సౌష్టవ పోటీలు సందర్భ తేదీన ఇక్కడ గుడివాడ అపోనియేషన్ ఆధ్వర్యాన శ్రీ వెంకటేశ్వర కళా మందిరంలో జరిగాయి. పోటీలను బాపట్ల కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ కటారి సత్యనారాయణరావు ప్రారంభించారు. బహుమతి ప్రదానోత్సవ సభకు పట్టాభివేట్ అడ్డి శ్రీ సత్యకుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీమతి వెంకటరత్నమ్మ బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కామినేని ఈశ్వరరావు శ్రీ కృష్ణా పోమయాజుల ఉపన్యసించారు. శ్రీ కమ్మిలి రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

ఫలితాలు

హైవెయిట్: ఎం. వెంకటేశ్వరరావు ఏ. రాధాకృష్ణ, ఎ. వెంకటరావు, బాంటం వెయిట్: ఎస. మాకరాజు, కె. పూర్ణచంద్రరావు, ఎస్.వి.ఎల్ నరసింహమూర్తి, పెదర్ వెయిట్: కె. రాయప్ప, కె. జవహర్‌లాల్, ఎస్. వి. దాస్, లైట్ వెయిట్: ఎస్. సూర్యనారాయణ, ఏ. సాంబశివరావు, కె. వెంకటేశ్వరరావు, మిడిల్ వెయిట్: కె. శంకరయ్య, లైట్ హెవీ: ఎవరులేరు, మిడిల్ హెవీ: కె. ఈశ్వరరావు, హెవీ వెయిట్: ఎవరు లేరు.

శరీర సౌష్టవం

షార్ట్‌మన్: ఎం.ఎల్.ఎస్. శంకరరావు, ఎ. వెంకటరావు, ఎస్. సూర్యనారాయణ, మిడిల్‌మన్: కె. అప్పారావు, ఏ. కృష్ణ మోహన్, వి.ఉమామహేశ్వరం, టాల్‌మన్: ఎస్. వి. దాస్, కె. వెంకటేశ్వరరావు, ఎస్. వి. ఎల్. నరసింహమూర్తి.

పోటీలలో మొత్తం జిల్లానుంచి 33 మంది యువకులు పాల్గొన్నారు.

నల్లమల అడవులలో దారిదోపిడీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, అక్టోబర్ 5— శ్రీశైలం ప్రాజెక్టుకు చెందిన ఒక టిప్పర్ మోస్తు సిమెంటుతో వెళుతుండగా రాత్రివేళ శ్రీశైలం అడవులలో తుమ్మలబయలు వద్ద ఎవరో కొన్ని మొద్దులు దారికి అడ్డం వేసినందున డ్రయివరు భీతిచెంది మొద్దులను దాటించడానికి సాహసించి లాంచి పడిపోవడం, దారిపై ప్రయాణం చేస్తున్న ఒక యువకుడు పడిపోయి వెంటనే మంట వచ్చినదని తెలియవచ్చినది.

గత మూడు నెలలుగా నల్లమల అడవులలో కర్నూలు, గుంటూరు రహదారులలో అడవి జాతులవారు దారులు కాసి, దోపిడీ ప్రయత్నాలు చేస్తున్నారు.

పోలీసువారు బందోబస్తు చేస్తున్నారు.

మార్కాపురంలో కాలేజి

మార్కాపురం, అక్టోబర్ 5— శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్ట్స్, సైన్స్, కామర్సు కాలేజి 1981-82 లో ఇక్కడ ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు కాలేజి కమిటీవారికి అనుమతినిచ్చినట్లు తెలియవచ్చినది.

మైలవరం: పంచాయతీ సమితి జాతీయ ఉపాధ్యాయ వంశాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైన తొమ్మిదిమందిగల ఈ కింది వర్కింగ్ కమిటీకి రిజిస్టరు చేశారు: అధ్యక్షులు: శ్రీ జి. రామరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ ఏ. వి. యు. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. ఆశీర్వాదం, సహాయ కార్యదర్శి: శ్రీ డి. రామస్వామి, కోశాధికారి: శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఎస్.ఎస్. శర్మ; సభ్యులు: శ్రీయుతులు వెంకటరెడ్డి, వి. నారాయణ, ఏ. జార్జి, శ్రీమతి కమలమ్మ.

వికలాంగుల పునరావాసం

కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 5— వికలాంగులకు జీవనాధారం కల్పించడంలో సమాజంపట్ల యజమానుల పట్లవున్న ప్రత్యేక బాధ్యతను గురించి ప్రచారంచేయాలని కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్ భుట్టో నేడు మాటిచ్చారు.

శతాబ్దాల తరబడి వికలాంగుల పట్లవున్న దురభిప్రాయం దృష్ట్యా యజమానులు వారిని ఉద్యోగంలో పెంచుకొనడానికి సమ్మతించడం లేదని, ఈ దృక్పథాన్ని మార్చు చేయవలసి వుంటుందని ఆయన అన్నారు.

వృత్తి విద్యలో ప్రత్యేక శిక్షణ కోర్సులకు కేంద్ర ఉపమంత్రి నేడు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ సంజీవయ్య హైదరాబాద్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5— కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఢిల్లీనుంచి నేడిక్కడకు వచ్చారు.

రాష్ట్ర అసెంబ్లీకి లేదా పార్లమెంటు పోటీ చేస్తారా అని ప్రశ్నించగా తాను ఇంకా నిర్ణయించుకొనలేదని ఆయనవద్దకు వచ్చిన విలేకరులతో అన్నారు.

శ్రీ సంజీవయ్య ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు. కడచిన ఎన్నికలలో కర్నూలు జిల్లా కోడుమూరు నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి గెలుపొందారు.

ఇతర విషయాలపై ప్రశ్నలకు ఆయన జవాబులు ఇవ్వడానికి సమ్మతించలేదు.

రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి శ్రీ సంజీవయ్యను కలసుకొని అరగంట చర్చలు జరిపారు.

ధరలు

విజయవాడ, అక్టోబర్ 5—

కొత్తకాయలు (1000)

[illegible] కొత్తది	310.00
పాతది	375.00
హాంకాంగ్‌లో కొత్తది	280.00
పాతది	370.00
[illegible]పురం పాతది	350.00
కొత్తది	275.00

బులియన్ మార్కెట్

[illegible]ండి 1 కిలోగ్రాము	350.00
,, 10 గ్రాములు	3.80

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కిగ్రా	78.02
అక్కుపట్ల	63.45

ధాన్యం ధరలు

అక్కుపట్ల 75 కిగ్రా	29.25
సంబర్లు (కిచిడి)	31.25

[illegible]

[illegible]	78.00
[illegible]	113.00
[illegible]	98.00
[illegible]	40.00
[illegible]	405.50
[illegible]	193.75

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, అక్టోబర్ 5—

[illegible]డుపగమూనె	405.00
జమదంమూనె	340.00
కేడుపగసింది	43.50
కేడుపగవస్త్రు	155.00

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబర్ 5— శ్రీ కె. జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద నేటి దరవరలు ఈవిధంగా వున్నాయి (ఫోన్ నెం.43939).

(దరలు 100 కె. జి. లకు)

[illegible]	20.00	24.[illegible]
[illegible]	80.00	87.00
[illegible]ర్రకందులు	75.00	80.00
[illegible]పలు	95.00	104.00
[illegible]	11.00	114.00
[illegible]	55.00	62.00
[illegible]ల్లి [illegible]పలు	85.00	90.00
తెల్ల ఉలవలు	80.00	82.00
బెల్లం	55.00	80.00
తెల్లమద్దులు	81.00	83.00
[illegible]ర్పి	475.00	700.00
దింతవందు	125.00	175.00
నువ్వులు (ఎర్రవి)	175.00	180.00
[illegible]ల్లిగడ్డలు	45.00	53.00
తమమలు	120.00	125.00
నువ్వులు (తెల్లవి)	190.00	230.00
వ్రత్తిగింజలు	74.00	84.00
పెద్ద కందివప్పు	116.00	118.00
చిన్న కందివప్పు	105.00	107.00
సిరిశనగవప్పు	115.00	128.00
[illegible]ధియాలు	160.00	250.00
ఇలాతికాయ (కొత్తది)	82.00	100.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	250.00	255.00
ఇలాతిపలుకులు (చిన్నవి)	140.00	174.00
[illegible]మదాలు	125.00	130.00
మిరపవప్పు	145.00	153.00
[illegible]రోడుమలు	135.00	150.00
[illegible]ర రోడుమలు	100.00	105.00
[illegible]క్కగోడుమలు	125.00	130.00
పెసరవప్పు	130.00	135.00
పలుకు నూనె	43.00	43.50

మార్కాపురం: స్థానిక శ్రీకొప్పరపు వెంకటకృష్ణ విలియం వసతిగృహం వర్ధంతి సమావేశం ప్రెసిడెంటు, డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. రామచంద్రన్ అధ్యక్షతన వసతిగృహం అభివృద్ధికై ఆర్థిక స్థోమతను గురించి చర్చించి, ఉత్తరవులైన ఉన్న ఖాళీస్థలాన్ని గుత్తకు ఇవ్వడానికి తీర్మానించారు. దక్షిణవులైన ఉన్న ఆక్రమణలను తొలగించవలసినదని మునిసిపల్ అధికారులను కోరారు.

"ఒకే ఒక సెట్టులో 25 రోజులలో నిర్మించిన. మహోన్నత తొలి తెలుగు చిత్రం !!!"

శ్రీ కృష్ణసాయి ఫిలింస్...

మనసే మందిరం

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
శ్రీధర్

నిర్మాత
యర్రా అప్పారావు

రచన: ఆచార్య ఆత్రేయ, సంగీతం: M.S. విశ్వనాథన్, ఫోటోగ్రఫీ: బాబు, కళ: గంగా, కూర్పు: N.M. శంకర్, స్టిల్స్: అరుణాచలం

సర్వేవరిస్ బ్రాండ్
పాలిస్టర్ సంచులనే వాడండి.
సర్వెంట్ ఇండస్ట్రీస్
గాంధీనగరం విజయవాడ 3.

గడియారం రు 6/- బు మాత్రమే

మా ఫెయిన్ ఎస్టేట్ స్కీము క్రింద, 15 జ్యువెల్స్, అయిదు సంవత్సరాల గ్యారంటీగల రిస్ట్ వాచ్‌ను ఐదు రు. 6/- లకే పొందవచ్చు. పోస్టేజి రు. 1-25 పై. అవసరం. మా హపీమూన్ సెంటు ప్రచారానికి ఈ స్కీము ప్రారంభించబడినది. వచ్చే ఎడల సొమ్ము వాపసు చేయబడుతుంది.

London Trading Agency,
D.B.No. 88 (A.J.V.) Jullundur City

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada - 2 Editor: Nada Venkateswara Rao